## చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

మరమ్మత్తుల పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య



16లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 45






# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 2, ఏప్రిల్, 2023 16 పేజీలు


## ములుగు జిల్లాలో మైనింగ్ శాఖ

# ఉన్నట్లా? లేనట్లా?



2 లో..



**అటువైపు కన్నెత్తి చూడని మైనింగ్ అధికారులు**

**అక్రమ మట్టి తరలింపు దారులపై చర్యలు తప్పవు: రెవెన్యూ అధికారి**

**ములుగు రూరల్ ప్రభాతవార్త:** ములుగు మండల పరిధిలోనిని మదనపల్లి, జంగాలపల్లి గ్రామ పరిసరాలలో మట్టి తవ్వకాలు వేగంగా అత్యధికంగా పెద్ద పెద్ద ప్రోక్లైన్లను ఉపయోగించి తోడడం వల్ల విలువైన ప్రభుత్వ భూమి ప్రమాదకరంగా మారి కనీసం పశువుల మేత సైతం కోల్పోవడం జరుగుతుంది. లోయలను తలపిస్తున్నా అటువైపు కన్నెత్తి చూడకుండా ఆ భూమి మాది కాదు కదా! రెవెన్యూ వారిది కదా? వారే చూసుకుంటారని తప్పించుకునే ధోరణిలో మైనింగ్ శాఖ అధికారులు ప్రవర్తిస్తున్నారు. జిల్లా పట్టణ కేంద్రంలో మైనింగ్ కార్యాలయం ఉన్నాగానీ కనీస పట్టింపు లేకుండా మట్టి మాఫియా ఏది ఎక్కడ లొందలు, లోయలు ఏర్పాటు చేస్తూ సంపాదనే ధ్యేయంగా అందరి అండదండలతో రాత్రి, పగలు తేడా లేకుండా భారీ వాహనాలు ఉపయోగించి తరలిస్తున్నా గానీ అక్రమ మట్టి తోలకం దారులకు సహకరిస్తున్నట్లుగా ఉంది.



2 లో..



భూపాలపల్లి ఏరియాలో 57 శాతం

## బొగ్గు ఉత్పత్తి

**గత నెలలో 82 శాతం ఉత్పత్తి**

భూపాలపల్లి, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా సింగరేణి గనులలో గత ఆర్థిక సంవత్సరంలో 57 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు అయింది. ఏరియాకు గత ఆర్థిక సంవత్సరంలో 49.60 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా 28.50 లక్షల టన్నులను ఉత్పత్తి చేయటం జరిగింది.



## 'ఆరోగ్య మహిళ' ను సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త

ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పనితీరుపై



16లో..

2 లో..

## ఐదు నిముషాలు దాటితే..

# నో ఎంట్రీ

**ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు**

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇన్విజిలేటర్లపై చర్యలు**

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** పదవ తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 3 నుండి 13 వరకు జరగనున్నాయి. ఈ మేరకు ఇన్విజిలేటర్లకు పలు సూచనలు జారీ చేశారు. 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. 8:30 గంటలకు ఇన్విజిలేటర్లు ఆయా కేంద్రాల్లోని చీఫ్ సూపరింటెండెంట్‌లకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు కూడా 8:30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. 9:35 గంటల వరకు మాత్రమే పరీక్షా హాల్‌లోకి అనుమతిస్తారు. ఐదు నిమిషాలు దాటితే విద్యార్థులను అనుమతించవద్దని ఎస్ఎస్‌సి బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# ములుగు జిల్లాలో మైనింగ్ శాఖ ఉన్నట్లా... లేనట్లా?

(మొదటి పేజీ తరువాయి..)

వారి వ్యవహార శైలి అనుటలో సందేహం లేనట్లుగా అక్రమార్కులపై ఎలాంటి చర్య తీసుకోకుండా సంబంధిత శాఖ వారే అలా వదిలేయడం ఆశ్చర్యకరం. మైనింగ్ శాఖ వారే కాకుండా రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు కూడా రహదారిపై నడిచే వాహనాలకు నంబర్లు వేయించి అధిక లోడు తగ్గించి రహదారి భద్రత నియమాలు పాటించేలా చూసి రహదారి రక్షణార్థం తగిన చర్యలు తీసుకోవాలని ములుగు మైనింగ్ పరిసర ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ మట్టి తవ్వకం నిలిపివేసి ప్రభుత్వ భూమిని రక్షింపజేయాలి

విలువైన ప్రభుత్వ భూములు లెక్కకు మించి తవ్వకాలు జరుపుట వలన ప్రభుత్వ ఖజానాకు గండి పడుటే కాకక భూగర్భ జలాలు అట్టడుగులోకి వెళ్లి భూ సమతుల్యత దెబ్బతిని భూ కాలుష్యం ఏర్పడుటకు అవకాశం లేకపోలేదు. అధికలోడుతో వాహనాలు రాత్రి పగలు తేడా లేకుండా నడపడం వలన రహదారి గుంతలుగా మారుతూ, ప్రయాణికులు ఇబ్బంది పడడమే కాకుండా, వీటి శబ్దంతో ప్రజలకు నిద్ర లేకుండా పోతూ వారు అనారోగ్యానికి గురవుటకు మార్గం సుగమవుతుంది. అయినా! ఎవరైనా మామూలు సాధారణ మానవుడు చిన్న జెసిబితో తన ఇంటి అవసరానికి ట్రాక్టర్లో మట్టి తరలించే వారిని వెంటనే నిరోధించి, ఇది ప్రభుత్వ స్థలం, దీనిని అక్రమంగా తోడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని బెదిరిస్తూ నానా హంగామా చేసే అధికారులు నిత్యం అన్నివేళలా పెద్ద మిషన్లను ఉపయోగించి లోతైన గోతులు తవ్వి మట్టి విక్రయించుకున్నా నేరం కాదన్నట్లు ఆ వైపు కన్నెత్తి చూస్తాలేరంటే దానిలోని మర్మం ఏమిటో? అంటే వారికి భయపడ లేక మరి ఏమైనా? మామూళ్ల మజానా అనే సందేహం రాక మానదు. ఆర్టీవో అధికారులు కూడా చిన్న మోటర్ సైకిల్కు నంబర్ లేకపోతేనే జరిమాన వేసి పరేషాన్ చేస్తారు. కానీ ఇంత పెద్ద పెద్ద వాహనాలకు నంబర్ ప్లేట్లు సరిగ కనపడకుండా ఉన్నగాని వాటిని పట్టించుకోవడం గమనార్హం. మైనింగ్ అధికారుల మాత్రం ఎవరైనా వారికి సమాచారం అందిస్తే అది రెవెన్యూ వారి భూమి కాబట్టి వారే చూసుకుంటారు అంటూ తప్పించుకుంటున్నారు. ఏది ఏమైనా ఎవరి భూమి అయినా లెక్కకు మించి మట్టి, మొరంగానీ తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకునే అధికారం వారిదే కదా! మరి చర్యలు లేవంటే అక్రమ మట్టి తవ్వకం దారులపై అంత ప్రేమ అన్నమాట. వారేమైనా ఆశించిన దాని కంటే ఎక్కువ మొత్తంలో పారితోషకం ఇస్తున్నారా? అనే సందాహం రాక మానదు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలోని పరిసర ప్రాంతంలో కొంత అవసరముంటే దానికి మించి అధిక మొత్తంలో బయట విక్రయాలు జరుపుతున్నారు. పట్టా భూమిలోనైనా, ఒక లెక్కవరకే తవ్వకం జరపాలని నిబంధనలు ఉన్న వారికి ఏమి పట్టనట్లు మనల్ని ఏవరేమి చేస్తారు అన్నట్లు ఇష్టారాజ్యంగా తవ్వి భూ సమత్యులత దెబ్బతినుటలో ముందుంటున్నారు అనుటలో సందేహం కలుగక మానదని, అసలు మైనింగ్ అధికారులు ఉన్నారా? ములుగు జిల్లాలో ఉంటే ఇంత పెద్ద పెద్ద తవ్వకాలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకుంటలేరు? ఇది రెవెన్యూ భూమి, అది ఫారెస్ట్ భూమి ఆయా శాఖలకు చెందిన భూమికి వారే బాధ్యులు కావున వారే చూసుకుంటారు. మనకెందుకులే మనకే పని తప్పుతుంది కదా? అనుకుంటున్నారా? ఎక్కడైనా మైనింగ్ తవ్వినట్లయితే అది ఒక లెక్కతో ప్రతి క్యూబిక్ మీటర్కు కొంత చొప్పున ప్రభుత్వానికి రాయాలిటీ చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అవేమీ లేవు అంటే ప్రభుత్వ ఆఫీసుల పేరుతో బయట మట్టి అమ్ముకోవుటకు ఉపాయం అన్నమాట మైనింగ్ శాఖ అనేది ఏ ఏ భూములకు సంబంధం? మరి అట్లయితే ఫారెస్ట్ భూమిలో తవ్వకాలు జరిపితే అది ఫారెస్ట్ శాఖకు, రెవెన్యూ భూమిలో తవ్వకాలు జరిపితే అది రెవెన్యూ వారికి హక్కులు ఉండాలి కదా! అలాంటప్పుడు మైనింగ్ శాఖ ఏ ఏ భూములను పర్యవేక్షిస్తుందో ప్రజలకు వివరిస్తే బాగుండు కదా! ఎన్నిసార్లు అక్రమైనింగ్పై సమాచారం ఇచ్చినా మట్టి తవ్వుతున్న ప్రదేశాలను సందర్శించి వారిపై చర్యలు లేవంటే వీరిని ఏమనుకోవాలి. రెవెన్యూ భూముల్లో సైతం ప్రత్యేకంగా మైనింగ్ శాఖ ఉండాలా? మైనింగ్ శాఖ అంటే అన్ని ప్రభుత్వ శాఖలలో జరిగే అక్రమ మట్టి తవ్వకంపై నియంత్రణ ఉండదా? ప్రతి ఒక డిపార్ట్మెంట్కు ఒక మైనింగ్ శాఖ ఉండాలా? లేక మైనింగ్ శాఖ అనేది అన్ని డిపార్ట్మెంట్ల పరిధిలోని భూములకు పర్యవేక్షన ఒకటి కాదా? అనే సందేహం ప్రజలకు రాక మానట్లేదు. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు మేల్కొని అక్రమ మట్టి తవ్వకాలను నిర్మూలిచంఇ భూ సమతుల్యతకు భంగం కలగకుండా చూస్తారని ప్రజలు అనుకుంటూ గ్రామ పంచాయతీ పరిధిలోఓని భూములకు పంచాయతీ అధికారులకు సైతం హక్కులుంటాయి కదా! గ్రామాలలోని పంచాయతీ పాలకవర్గ నాయకలు, యువజన సంఘాలు, పర్యావరణ ప్రేమికులు, వివిధ సంఘాల నాయకులు ఎవరైనా స్పందిస్తారో? లేదా ఇది సంబంధిత అధికారుల పని కదా! వారే చూసుకుంటారని వదిలేస్తారో అని ప్రజలు అనుకుంటున్నారు.

# భూపాలపల్లి ఏరియాలో 57 శాతం బొగ్గు ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి..)

కేటికే 1వ గనిలో 3.20 లక్షల టన్నులకు గాను 2.51, కేటికే 5లో 4.00 లక్షల టన్నులకు గాను 2.18, కేటికే 6లో 2.40 లక్షల టన్నులకు గాను 1.47, కేటికే 8లో సింగరేణి 2.0 లక్షల టన్నులకు గాను 1.52, ఆఫ్ లోడింగ్లో 3.0 టన్నులకు గాను 40460 టన్నులు భూగర్భ గనులలో 14.6 లక్షల టన్నులకు గాను 8.10 టన్నులు ఉత్పత్తి నమోదు అయింది. కేటికే ఓసీపీ 02లో 15.0 లక్షల టన్నులకు గాను 12.6, కేటికే ఓసీపీ 03 20.0 లక్షల టన్నులకు గాను 7.76 లక్షల టన్నులు ఉత్పత్తి చేయగా ఓపెన్కాస్టు గనులలో 35.0 లక్షల టన్నులకు గాను 20.3 లక్షల టన్నులు సాధించాయి. అండర్ గ్రౌండ్ గనులు 56, ఓపెన్కాస్టు గనులు 58 శాతం ఉత్పత్తిని నమోదు చేశాయి. గత నెలలో మాత్రం 5.17 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 4.24 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 82 శాతం నమోదు చేయటం జరిగిందని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. ఇందులో కేటికే 1వ గనిలో 27000 టన్నులకు గాను 22263 కేటికే 5లో 35000 టన్నులకు గాను 19198 కేటికే 6లో 21000 టన్నులకు గాను 11696 కేటికే 8లో సింగరేణి 18000 టన్నులకు గాను 12194 ఆఫ్ లోడింగ్లో 26000 టన్నులకు గాను 18148టన్నులు భూగర్భ గనులలో 1.27 లక్షల టన్నులకు గాను 71305 టన్నులు ఉత్పత్తి నమోదు అయింది. కేటికే ఓసీపీ 02లో 1.65 లక్షల టన్నులకు గాను 2.03 ఉత్పత్తి చేసి గత నెలలో 123 శాతంను నమోదు చేసి రికార్డు సృష్టించింది. కేటికే ఓసీపీ 03 2.25 లక్షల టన్నులకు గాను 1.49 లక్షల టన్నులు ఉత్పత్తి చేయగా ఓపెన్కాస్టు గనులలో 3.90 లక్షల టన్నులకు గాను 3.53 లక్షల టన్నులు సాధించాయి. అండర్ గ్రౌండ్ గనులు 56, ఓపెన్కాస్టు గనులు 91 శాతం ఉత్పత్తిని నమోదు చేశాయి.

## సింగరేణిలో :

సింగరేణిలోని అన్ని ఏరియాల్లో గత ఆర్థిక సంవత్సరంలో 65 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా 67 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేసి 3.25శాతం అధికంగా నమోదు చేయటం జరిగింది. సింగరేణిలోని ఇల్లందులో 108, మణుగూరులో 102, శ్రీరాంపూర్ 102, ఆర్జి1లో 121, ఆర్జీ2లో 100 శాతం ఉత్పత్తి జరుగగా, కొత్తగూడెంలో 91, బెల్లంపల్లిలో 81, మందమర్రిలో 80, ఆర్జి3లో 92, అడ్రియాల ప్రాజెక్టులో 80, భూపాలపల్లిలో 57 శాతం ఉత్పత్తి నమోదు అయింది.

# మూడేళ్ల చిన్నారికి అరుదైన చికిత్స

**- డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్..**

**బ్రహ్మకుమార్ లకు ప్రశంసలు**

**- సంపూర్ణ ఆరోగ్యంగా కోలుకున్న చిన్నారి**

*ఖమ్మం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*

మూడేళ్ల బాలుడిని కారు ఢీకొని ఛాతిపై నుండి కారు వెళ్లడంతో తీవ్రంగా గాయపడి ప్లీహం, క్లోమం, మెదడు, ఊపిరితిత్తులు తదితర మల్టీ ఆర్గాన్స్ దెబ్బతిన్న చిన్నారిని కాపాడిన ఖమ్మంలోని కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్లను పలువురు అభినందించారు. వివిధ ఆర్గాన్స్ దెబ్బతినడంతో ఆపరేషన్ చేసే అవకాశం లేని పరిస్థితుల్లో కేవలం మందులతోనే బాలుని కోలుకునేలా చేసి తల్లిదండ్రులతో క్షేమంగా ఇంటికి చేర్చడంతో ఆ తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. సత్తుపల్లిలోని గాంధీనగర్లో మార్చి 24న ఆరుబయట ఆడుకుంటున్న మూడేళ్ల చిన్నారి మనోజ్ఞను కారు ఢీకొని ఛాతీపై నుండి కారు వెళ్లడంతో బలమైన గాయాలయ్యాయి. తీవ్రంగా రక్తపు వాంతులు,



ఇంటర్నల్ బ్లీడింగ్ కావడంతో బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బాలుడి తల్లిదండ్రులు దీప్తి, అప్పారావులు వెంటనే స్థానికంగా గల సత్తుపల్లిలోని చిల్డ్రన్స్ హాస్పిటల్కి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో బాలుని తీసుకొని ఖమ్మంలోని కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్కు తీసుకొచ్చారు. అక్కడ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ బాలుని పరిశీలించి పొట్ట ఉబ్బిపోయి, లోపల బ్లీడింగ్ అవుతున్న పరిస్థితిని బట్టి చిన్నారికి సిటీ స్కాన్, అల్ట్రా స్కాన్ చేయించారు. అయినా ఇంటర్నల్ బ్లీడింగ్ తగ్గకపోవడంతో సిటీ ఆబ్డామిక్ స్కాన్ చేయడంతో బాలుని క్లోమం, ప్లీహం, ఊపిరితిత్తులు తదితర భాగాలకు దెబ్బలు తగిలినట్లు స్కాన్ ద్వారా నిర్థారించారు. సర్జరీ చేస్తే చిన్నారి ప్రాణాలకు ముప్పని, సాధ్యమైనంత వరకు మందులతోనే వైద్యం అందించాల్సి ఉందని సలహా ఇచ్చారు. ఆ ప్రమాదంలోనే చిన్నారి తలకు బలమైన గాయం కూడా కావడంతో మెదడు భాగానికి కూడా దెబ్బ తగిలి సీఎస్ఎఫ్ రైనోరియా వల్ల ముక్కు నుండి నీరు కారుతుండడంతో న్యూరో సర్జన్లతో మాట్లాడి డాక్టర్ ప్రదీప్ కుమార్, బ్రహ్మ కుమార్లు బాలుని తల్లిదండ్రుల అనుమతితో ట్రీట్మెంట్ ప్రారంభించారు. దీంతో వేగంగా కోలుకున్న చిన్నారిని శనివారం డిశ్చార్జ్ కావడంతో బాలుని తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. అరుదైన వైద్యం అందించి బాలుని ప్రాణాలను కాపాడిన కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ను సతుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు పలువురు ప్రముఖులు, వైద్య నిపుణులు అభినందించారు.

# ఇస్రోను సందర్శించిన ఏస్బీఐటీ విద్యార్థులు

ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు టాస్క్ ఆధ్వర్యంలో 50 మంది ఎస్బీఐటీ ఇంజనీరింగ్ ఈసీఈ చివరి సంవత్సరం విద్యార్థులు హైదరాబాద్లోని జీడిమెట్లలో గల ఇస్రోను సందర్శించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ క్షేత్రస్థాయి సందర్శనంలో సైంటిస్ట్ డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు విద్యార్థులకు రాకెట్ల పనితీరుతో పాటు అంతరిక్షంలో ఉపగ్రహాలు, వాటి ఆవిర్భావం, పనితీరుతో పాటు పలు సాంకేతికపరమైన అంశాలపై అవగాహన పెంపొందించారని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రీ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల నైపుణ్యం ఎంతగానో పెంపొందుతుందని, భవిష్యత్లో మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్లు ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ సుభాష్ చందర్, జె. రవీందర్ బాబు, టీపీఓలు ఎన్. సవిత, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులో మందుల కొనుగోలుపై రాయితీ కల్పించాలి

ఖమ్మం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

మెడికల్ షాపులలో మందుల కొనుగోలుపై 20 శాతం మేర రాయితీ కల్పించాలని ఖమ్మం ప్రెస్క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్బాబు ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రజా ప్రతినిధుల బృందం ఉమ్మడి ఖమ్మంజిల్లా డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. ప్రసాద్కు వినతిపత్రం అందజేశారు. శనివారం నూతన కలెక్టరేట్లో ఏడి జి. ప్రసాద్ను జర్నలిస్టులు బృందం కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం విధి నిర్వహణలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులు వార్త సేకరణలో భాగంగా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. జనరల్ మెడికల్ షాపులు, ప్రైవేట్ ఆస్పత్రిలో ఉన్న మెడికల్ షాపులలో 20 శాతం రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. ప్రసాద్ స్పందిస్తూ.. వార్త సేకరణలో భాగంగా జర్నలిస్టులు నిరంతరం పనిచేస్తూనే ఉంటారని, వారి ఆరోగ్య పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అన్ని మెడికల్ షాపులలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు రాయితీ కల్పించేందుకు తప్పకుండా కృషి చేస్తానని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె (టి.జె.ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి, ప్రెస్క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత హస్తకళలను ప్రోత్సహించండి

**- నగర మేయర్ పునుకొల్లు నీరజ**

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:

చేనేత హస్త కళలను ప్రోత్సహించి, కళాకారులకు చేయూతను ఇవ్వాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. శనివారం స్థానిక దోరేపల్లి ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన శ్రీ కళాభారతి చేనేత హస్తకళా మేళ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిల భారత హస్తకళ, చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత హస్త కళాకారుల సంక్షేమం కోసం నిరుద్యోగ, దివ్యాంగుల శ్రేయస్సు కోసం, వారి జీవనోపాధికై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేనేత హస్త కళలను ఆదరించి, కార్మికులను ప్రోత్సహించి వారికి అండగా నిలిచిందన్నారు. నిర్వాహకులు ప్రసాద్ రావు మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుండి 18 వరకు ఈ ప్రదర్శన, అమ్మకాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, స్థానిక కార్పొరేటర్ శీలంశెట్టి రమ తదితరులు పాల్గొన్నారు.



# కెనాల్ నిర్మాణం మాకు వద్దు

### అధికారులకు వినతిపత్రం సమర్పించిన రైతులు

నల్లబెల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త
రంగాయచెరువు ఉపకాల్వ నిర్మాణం కోసం కన్నారావుపేట నుండి రామతీర్థం వరకు చేపట్టాలని అధికారులు సర్వే చేసినప్పటికి ఈ కాల్వ నిర్మాణంతో మాకేమి ఉపయోగం లేదని కాల్వ నిర్మాణం మాకు వద్దని ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ప్రభావతి, ఫారెస్ట్ అధికారి శోభన్‌కు శనివారం కన్నారావుపేట రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ రంగాయ చెరువు ఉప కాల్వ నిర్మాణం వల్ల నష్టాలే తప్పా ఉపయోగాలు లేవని రైతులు వాపోయారు. అధికారులు చేసిన సర్వేలో తప్పుగా ఉన్నాయని దీంతో భూమిని కోల్పోతున్న రైతులకు నష్టం జరిగే పరిస్థితి ఉందన్నారు. కెనాల్ నిర్మాణం చేపట్టే భూముల్లో ఇంకా పూర్తి స్థాయిలో పట్టాలు కాలేదని తద్వారా అనేక సమస్యలు వస్తాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రకటించిన అవార్డు సుమారు 9లక్షల 50వేల చెక్కును సైతం ఇచ్చే క్రమంలో ఆ చెక్కులను ఎకరానికి రెండు లక్షల 60వేల చొప్పున ఇస్తామని చెప్పడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని గతంలో సంప్రదించినట్లు వారు తెలిపారు. దీంతో ఇలా రైతులకు నష్టం వాటిల్లే నిర్మాణాలు చేపట్టడం మంచిది కాదని ఎమ్మెల్యే సైతం అధికారులకు రాత పూర్వకంగా పంపినటప్పటికి కొత్తగా మళ్లీ అధికారులు సర్వే చేపట్టడం విడ్డూరంగా ఉందని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, నర్సంపేట ఆర్డీవో భూ సేకరణ అధికారులు కన్నారావుపేట నుండి వెళ్లే ఉపకాల్వ నిర్మాణం ఆపివేయాలని రైతులు కోరారు. దీని కోసమే అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు సంబంధిత రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వేముల సంపత్‌రెడ్డి, నానబోయిన దేవేందర్, కాశిడి మల్లారెడ్డి, సనప భద్రి, సమ్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు



## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొమ్ము రమేష్



నెక్కొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త
మూడవ సారి నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొమ్ము రమేష్‌ని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పిఏసిఎస్ ఛైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చల్లా చెన్నకేశవరెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, ఉపసర్పంచ్ వీరభద్రం పొడిశెట్టి సత్యం, రావుల భాస్కర్‌రెడ్డి, కొణిజేటి బిక్షపతి, ఈదునూరి యాకయ్య, కారింగుల సురేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వీడ్కోల సమావేశం



నెక్కొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త
మండలంలోని ఆర్‌ఏప్ రెడ్లవాడ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. అలాగే పదో తరగతి హాల్ టిక్కెట్లు కూడా అందజేశామని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, కోఆర్డినేటర్ బాబురావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను ఆశీర్వదించి తగు సూచనలు చేశారు.

## ఆదివాసీల ప్రగతే లక్ష్యంగా పనులు ...!

### -ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో 17 మండలాల్లో ఈ ప్రోగ్రాంలు నిర్వహణ

### -ఆర్డీటీ సంస్థ ప్రతినిధి ఏఎల్‌టీ లక్ష్మయ్య

తాడ్వాయి, ప్రభాతవార్త :
అభివృద్ధిలో వెనుకబడిన ములుగు జిల్లాలోని ఆదివాసీల ప్రగతినే లక్ష్యంగా ఆర్డీటీ సంస్థ పనిచేస్తుందని ఆ సంస్థ ప్రతినిధి ఏఎల్‌టీ లక్ష్మయ్య అన్నారు. తాడ్వాయి మండలంలోని 8 గ్రామాలలో ఆదివాసీ



మహిళలకు మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివాసీలు అభివృద్ధి చెందాలంటే సామాజిక పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. ఐటిడిఏ ద్వారా అభివృద్ధి కోసం ఎన్నో పనులు చేపట్టారని, అంతేకాకుండా ఆర్డీసీ స్వచ్ఛంద సంస్థ కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే పనులతో అభివృద్ధిలోకి రావాలన్నారు. గ్రామాలలో పండ్ల తోటల పెంపకం, భూములకు సాగునీటి సౌకర్యం, బోర్ల నిర్మాణం, వ్యవసాయ అభివృద్ధి వీటన్నింటిపైన అవగాహన కల్పించి అభివృద్ధిలోకి తెచ్చేందుకు ఆర్డీసీ సంస్థ పనిచేస్తుందని అన్నారు. ఆదివాసీలు ప్రతి ఒక్కరూ ఆర్డీసీ సంస్థలకు సభ్యత్వం పొందినట్లు అయితే ప్రతి గ్రామం నుండి 10 మంది సభ్యులను పిలిపించి ఇలాంటి అవగాహన ద్వారా వారి ర్పగతిని సూచనలు జరగడం జరుగుతుందని అన్నారు. ములుగు భూమపాలపల్లి జిల్లాల్లో 17 మండలాల్లో ఈ ప్రోగ్రంలను నిర్మించి ఆదివాసీలను ప్రగతిలోకి తెచ్చేందుకు తమ వంతు కృషి చ్నున్నాన్నరు. ఈ కార్యక్రమంలో మండల కో.ఆర్డినేటర్‌లు, వాలంటీర్లు, నాంపల్లి, బంజర, ఎల్లాపురం, రామారం, కొండపర్తి, అన్నారం, గంగారం, వెంగళాపురం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడవద్దు

### - బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్

### - బేకరికి రూ.10వేల జరిమాన

ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:
నాణ్యత ప్రమాణాలు పాటించక తక్కువ ధర గల ఎసెన్స్‌తో బేకరిలో తినుబండాలను తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్న పలు బేకరిలను ఆకస్మికంగా తనిఖీ చేసిన బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్. ఈ సందర్భంగా నగరంలోని ఫంగస్(శిలింద్రాలు) ఉన్న కేకులను విక్రయించినందుకు గాను రూ.10వేలు పెనాల్టీ విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియా పరిధి 11వ డివిజన్ పరిధిలోని కేయంసీ ఎదురుగా గల శివనారాయణ బేకరీలో కాలం చెల్లిన కేకులను అమ్మినందుకు గాను సదరు షాపు యజమానికి పెనాల్టీ విధించడం జరిగిందని ఇలాంటి కేకులను తినడం వల్ల ప్రజలు అనారోగ్య భారిన పడే అవకాశం ఉన్నందున ఇలాంటి నాణ్యత లేని కేకులను విక్రయించిన, తయారు చేసిన ఉపేక్షించేది లేదని, నిబంధనలు అతిక్రమిస్తే అట్టి దుకాణాల ట్రేడ్ లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందని సిఎంహెచ్‌వో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరి సూపర్వైజర్ సాంబయ్య, సానిటరి ఇన్స్పెక్టర్ సంపత్‌రెడ్డి, జవాన్‌కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతికి దోహదం ... చేపల పెంపకం..!



తాడ్వాయి, ప్రభాతవార్త :
గిరిజనుల అభివృద్ధికి దోహదపడే విధంగా చేపల పెంపకాన్ని ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా చేపట్టింది. తాడ్వాయి మండలంలోని బంజర ఎల్లాపురం గంగారం, కామారం, వెంగళాపురం ఈ గ్రామాలలోని యువకులను మత్స్యశాఖ సొసైటీల ద్వారా 12 మందిని ఎంపిక చేసి చెరువుల్లో చేపలు పట్టేందుకు శిక్షణను ఇస్తున్నారు. మండలంలోని గిన్నెలచెరువులో వారం రోజులుగా మత్స్యకారులకు చేపలు పట్టే ఈతను నేర్పిస్తున్నారు. ఐటిడిఏ పెసా కమిటీ ఛైర్మన్ కో.ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మత్స్యశాఖ జిల్లా అధికారి దామోదర్, ఫీల్డ్ అసిస్టెంట్ మౌనిక, మరొక అధికారి జీసీసీ డైరెక్టర్ పొలుసం పురుషోత్తం ఇందుకోసం ఎంతో దోహద పడుతున్నారని తెలిపారు. ఆదివాసీ యువకులను సొసైటీల ద్వారా చేపల పెంపకాన్ని చేపట్టి చేపలు పట్టుట ఏ విధంగో నేర్చుకోవాలో కోరారు. ప్రభుత్వం ఆదివాసీలకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ములుగు జిల్లాలోని 9 మండలాల్లో ఈ చేపల పెంపకం చేపట్టిందన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఐదు గ్రామాలలోని యువకులను పిలిపించి గ్రామానికి సమీపంలోని పెద్ద చెరువులో చేపలు పట్టుట కోసం శిక్షణ ఇస్తామన్నారు. కోట్లాది రూపాయలను వెచ్చించి మత్స్యశాఖ ద్వారా ఈ చేపట్టిన పథకాన్ని ఆదివాసీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాల్‌నాయక్‌తండాలో చిరుదాన్యాలపై అవగాహన సదస్సు

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త
మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో చిరుధాన్యాలపై శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పోషణ పక్వాడ వారోత్సవాల్లో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బాలింతలకు, గర్భిణీలకు, చిన్నారులకు, కిషోర బాలికలకు పోషకాహారంపై సలహాలు సూచనలు అందించారు. అలాగే చిరు ధాన్యాల ప్రాధాన్యతపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, కుంద, రమా దేవి, శిరీష, జ్యోతి, ఆయాలు శాంతి, రమ తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠదామాలను ఉపయోగించుకోవాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



గ్రామాల చివర ప్రభుత్వం నిర్మించిన వైకుంఠ దామాలను సక్రమంగా నిర్వహించుకోవాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని నందిగామ గ్రామంలో గల వైకుంఠ దామాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ దామం చుట్టు నాటిన మొక్కలను వృక్షాలుగా తీర్చిదిద్దే విధంగా పంచాయతీ సిబ్బంది చొరవ చూపాలని ఆయన ఆదేశించారు. ఈ వైకుంఠ దామాలను సక్రమంగా నిర్వహించుకునే విధంగా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి వద్ది రాజు, ఉపాధిహామి ఏపివో వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.




## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

మల్హర్‌రావు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన కారుపాకల కొమురమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఖర్చుల పాలై సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.34 చెక్కును మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధక్‌బాబు ఆదేశాల మేరకు శనివారం మండల పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు చేతలు మీదుగా కొమురయ్యకు అందజేశారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, ప్యాక్స డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, పుప్పాల రాజు, ఇందారపు ప్రభాకర్, దుర్గాప్రసాద్, మేనం సత్యనారాయణ, మేనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్‌లో టీకేపి ఆర్చీ గేటు ఏర్పాటు

కాటారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండలంలోని విలాసాగర్‌లో తెలంగాణ క్రీడా ప్రాంగణంకు సంబంధించిన ఆర్చీ గేటును శనివారం డిఎల్‌పిఓ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా గ్రామ పంచాయతీ పరిధిలో వివాదంలో ఉన్న సమస్యను పరిష్కారం చేసి టికేపి బోర్డు, వాలీబాల్ ఫోల్స్, ఎక్సర్సైజ్ బార్లను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, రెవెన్యూ సిబ్బంది, సర్పంచ్ రమాదేవి, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుడి దారుణ హత్య

చర్ల ప్రభాతవార్త :



చర్ల మండలంలోని పెదముడిసిలేరు పంచాయతీ పరిధిలోని గీసరెల్లిలో గిరిజనుడు దారుణ హత్యకు గురైయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. పెదముడిసిలేరు గ్రామానికి చెందిన బెండబోయిన కన్నారావు(45) వ్యక్తిగత అవసరం నిమిత్తం సమీపంలో అడవిలోకి వెళ్లి వస్తుండగా గాలిదుమారం రావడంతో అదే మార్గంలో ఉన్న గిసరెల్లిలోని మునిగెల కాంతమ్మ ఇంటికి వెళ్లి అరుగు మీద కూర్చుని మాట్లాడుతుండగా కాంతమ్మ కుమారుడు కృష్ణ, కన్నారావుపై ఒక్కసారిగా గొడ్డలితో దాడి చేసి హత్యచేసాడు. దీంతో చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూసేసరికి మృతిచెందాడు. కన్నారావును హత్య చేయాల్సిన అవసరం కాంతమ్మ కుటుంబానికి ఎందుకు వచ్చింది. పాత కక్షలు ఏమన్నా ఉన్నాయా లేక మరో కోణంలో హత్య జరిగిందా అన్న విషయంపై గ్రామస్థులు సైతం పెదవి విప్పడంలేదు. కాగా హత్య విషయం తెలుసుకున్న సిఐ అశోక్ సంఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు దుర్మార్గం

**-లోక్‌సభలో అవినీతిని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు**

**-జోడోయాత్ర ప్రజాదరణ చూసి ఓర్వలేకనే బిజేపి కక్ష్య సాధింపు**

**-ఎంపిపి చింతలపల్లి మల్హార్ రావు**

మల్హార్‌రావు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటు అనర్హత వేటు వేయడం దుర్మార్గమైన చర్య అని ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రమైన తాడిచర్లలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ నియంతల వ్యవహరిస్తున్నారని ఆదానికి రూ.23వేల కోట్ల దేశ సంపదను దోచి పెడుతున్నారని ఆదాని, మోడీల దోపిడిని జూడో యాత్రలో ఎండగట్టినందుకే కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, జూడో యాత్రతో రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి ఓర్వలేకనే రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేశారని మండిపడ్డారు. లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడమంటే ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. రానున్న సమావేశాల్లో పార్లమెంటు వేదికగా తమ అవినీతిపై గళం విప్పుతాడనే భయంతో మోడీ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రానున్న రోజుల్లో బిజేపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసారపు చంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, వార్డు సభ్యులు ఆకుల శ్రీనివాస్, మేనం సత్యనారాయణ, నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మేనం శ్రీనివాస్, పుప్పాల రాజు, ఇందారపు ప్రభాకర్, బూడిద రాజసమ్మయ్య, పల్లెర్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని ఎదుర్కోలేకనే ప్రధాని మోడీ కుట్ర

**రాబోయే ఎన్నికల్లో బిజేపికి ప్రజలే బుద్ధి చెప్పాలి**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి**

మహాముత్తారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



రాహుల్ గాంధీని ఎదుర్కోలేకనే ప్రధాని మోడీ కుట్రపన్నారని, రాబోయే ఎన్నికల్లో బిజేపి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మహాముత్తారం మండల అధ్యక్షుడు పక్కల సడవలి అన్నారు. ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఎదుర్కోలేకనే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని అన్నారు. ఇలాంటి వైఖరి దుర్మార్గమైందని అన్నారు. కోర్టు అప్పీలు 30రోజుల సమయం ఇచ్చినప్పటికినీ అనర్హత వేటు వేయడం ఏంటని ప్రశ్నించారు. జోడో పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారని, వాటిని మోడీ జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. అదానీ, మోదీ సంబంధాన్ని లోక్‌సభలో రాహుల్ గాంధీ తీవ్ర సకవరంతో ప్రశ్నించిన తర్వాత పూర్ణేశ్ మోడీ తిరిగి రంగ ప్రవేశం చేశారన్నారు. దేశంలో మోదీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, దోపిడిని నివారించి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పని చేయాలని కోరారు. ఈసమావేశంలో పిసిసి సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, సీనియర్ నాయకుడు లింగమల్ల దుర్గయ్య, ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, రామోజీ, జాటోత్ రాజు నాయక్, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, బిసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పరుషోత్తం శ్రీనివాస్, మహాముత్తారం గ్రామ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, వార్డు సభ్యుడు దామరకుంట తిరుపతి, సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్టల వెంకటేష్, నాయకులు వేల్పుల తిరుపతి లచ్చయ్య, జాడీ బాపు, లింగమల్ల మల్లేష్, సత్యం, యువజన నాయకులు పక్కల రాజబాబు, మాడెం ప్రసాద్, జోడ విజేందర్, తాళ్లపల్లి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పలు గ్రామాల తాజా, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**

**-కాటారంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ**

కాటారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ప్రజా సక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని కాటారం తహశీల్దార్ కార్యాలయంలో 11మందికి మంజూరైనకళ్యాణలక్ష్మీ చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సిఎం కేసిఆర్ సారథ్యంలో దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా కళ్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతు భీమా, దళిత బంధు, అనేక రకాల ఫెన్షన్‌లతో పాటు వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అందరి మన్ననలను తెలంగాణ ప్రభుత్వం పొందుతుందని అన్నారు. కావున అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అభివృద్ధికి ఆకర్షితులై గ్రామాల్లోని ప్రజలు తెలంగాణ ప్రభుత్వం బిఆర్ఎస్ వైపు చూస్తు అండదండలుగా ఉంటున్నారన్నారు. బిజేపి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీపై ఎన్ని కుట్రలు పన్నినా కానీ చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎంపిపి పంతకాని సమ్మయ్య, తహశీల్దార్ జివాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, తోట జనార్ధన్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, తహశీల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేయూ జాక్‌నేతల అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం : ఓయూ



*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*
30లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్, కమిటీ సభ్యులను అరెస్టు చేయకుండా అవినీతిపై ప్రశ్నించిన కేయూ జాక్‌నేతల మీద అక్రమ కేసులుపెట్టించిన వీసీ రిజిస్ట్రార్ తక్షణమే కేసులను ఉపసంహరించుకుంటారో రాజీనామా చేస్తారో ఆలోచించుకోవాలని టీఎస్ జాక్‌చైర్మన్ బట్టు శ్రీహరి, కేయూ జాక్ వ్యవస్థాపక సభ్యుడు డా.మంద వీరస్వామి సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగుల పక్షమో అవినీతి చేసే పేపర్ లీకేజీ చేసిన టీఎస్‌పీఎస్‌పీ చైర్మన్ కమిటీ సభ్యుల వైపో తేల్చుకోవలన్నారు. యూనివర్సిటీలకు ఉన్న స్వయం ప్రతిపత్తిని ఈ రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ వీసీలు దెబ్బకొడుతున్నారని అన్నారు. తెలంగాణ అన్ని యూనివర్సిటీల విద్యార్థి నాయకులను చైతన్యం చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి జేఏసీ పునః నిర్మాణం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి 30లక్షల మంది విద్యార్థి నిరుద్యోగుల ఐక్యం చేసి ప్రభుత్వం మెడలు వంచి కావాల్సిన హక్కులు సాధించుకుంటామన్నారు. ఇప్పటికైనా విద్యార్థి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే టీఎస్ జేఏసీ ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కెయుజాక్ వ్యవస్థాపక సభ్యులు మందా వీరస్వామి, గజ్జెల మల్లేశం, ఓయుజాక్ అధ్యక్షులు తూము నవీన్, కెయుజాక్ చైర్మన్ తిరుపపతి యాదవ్, గుగులోతు రాజునాయక్, శివరాత్రి ప్రశాంత్, మేడ రంజిత్‌కుమార్, మినకూరిశ్రీనివాస్‌రెడ్డి, గడ్డం ఎనివాస్, రాజేష్, మంద నరేష్, కాడపాక రాజేందరన, ప్రశాంత్, నాగరాజు, వంశీ, మనోహర్, రవీందర్ పాల్గొన్నారు.

# ప్రజలు మేల్కోనాలి ప్రజాస్వామ్యంను కాపాడుకోవాలి

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*
బిజెపి ప్రభుత్వం మాట్లాడేవారి గొంతునొక్కుతుందని ఈలాంటి సమయంలో ప్రజలే మేల్కోని ప్రజాస్వామ్యంను కాపాడుకోవాలని రాహుల్‌పై కక్షగట్టి యంపి సభ్యత్వం రద్దు అపై వెంటనే తను ఉండే ఇంటిని కూడా ఖాళీచేయాలని హుకుం జారిచేసిన విదానంను సభ్యసమాజం చూసిందని కేవలం బిజెపి అవినీతిని ఎక్కడ ప్రశ్నిస్తాడోననే భయంతోనే రాహుల్‌పై కక్షగట్టారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాద్యక్షులు వేంనరేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో బిజెపిపై విరుచుపడ్డాడు. శనివారం జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 1860 నుండే ఈచట్టం ఉందని కాని ఇప్పటివరకు సింగిల్ బెంచ్ 2సంవత్సరాలు శిక్ష వేసిన చరిత్రలేదని కాని కావాలనే రాహుల్‌పై ఈ కక్షసాదింపు కొనసాగిందని అదానిపై లేవనెత్తిన ప్రశ్నలకు మోడివద్ద జవాబ్‌లేదని కావాలనే ఉద్దేశపూర్వకంగానే 23రోజుల్లోనే అర్గుమెంట్ చేసి రిజర్వుడ్‌లో పెట్టి 24గంటల్లోనే యంపి సభ్యత్వం రద్దుచేశారు అప్పీల్‌కు 30రోజుల గడువు ఇచ్చినా అపట్టి దాక కూడా అగే స్థితిలో బిజెపి లేదనేది స్పష్టంగా కన్పించిందని అన్నారు. గుజరాత్ మోడల్‌అని చెప్పి ప్రజలను మోసం చేసి అదికారంలోకి వచ్చిన మోడి కేవలం అదాని



అంబాని అస్తులను పెంచే పనిలోనే నిమగ్నమయ్యారని అందుకు ఈ ఇద్దరు కూడ గుజారాత్ వాళ్లెనని, ప్రజలకు టాటా బిర్లాలే తెలుసునని కాని ప్రజలకు తెలియని అదాని 2014కు ముందు వేలల్లో ఉన్న అస్తులు ఈ మోడి అమిత్‌షాల పుణ్యమాఅని లక్షలకోట్లకు ఎదిగారని అందుకు బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్‌అంటే మోడి అదానీలేఅని అన్నారు. 60శాతం సంపద కేవలం 4గురిచేతుల్లోకే పోయ్యిందని ఈ పుణ్యం కట్టుకుంది మోడియేనని అన్నారు.ప్రజలు గుజరాత్ మోడల్ కోరుకోవడంలేదని చతీష్‌గడ్ మోడల్‌కావాలని కోరుకుంటున్నారని అక్కడ పేదలకు రైతులకు మహిళలకు మేలుచేసేకార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంకోసం గాందీకుటుంబాలు ప్రాణత్యాగాలు చేశాయని, గాందీ, ఇందిరాగాందీ, రాజీవ్‌గాందీల రక్తం ఈనేలపై పారిందని వారిత్యాగాలు ఉన్నవని, కాని మోడి మాత్రం నియంతలా వ్యవహరిస్తూ ప్రజలగొంతును నోక్కుతూ ఎవ్వరూ ప్రశ్నించవద్దు అనేదోరణిలోనే తన పాలనను కొనసాగిస్తూ రాహుల్‌గాందీ గొంతు పార్లమెంటులో వినపడ కుండా చెయ్యడంకోసమే ఈ తతంగం. కాని రాహుల్ ప్రజలగొంతై ప్రజలకోసం నిరతంరం పోరాడుతూనే ఉంటాడు. బిజెపి అవినీతిపై ద్వజమెత్తుతూనే ఉండాడు. రాహుల్‌కు ప్రజలప్రతిపక్షాల మద్దుతు ఉంది.కేవలం మోడి అదానీని కాపాడటంకోసం అవినీతిని బైటకురాకుండా చెయ్యడంకోసమే చేస్తున్నాడని, ప్రజలే ప్రజాస్వామ్యంను రక్షించు కోవాలని అందు నడుంబిగించాలని ఈ అవినితిపై అహింసామార్గంలో పోరుచెయ్యాలని కోరారు.ఈ సమావేశంలో కేంద్రమాజీమంత్రి బలరాంనాయక్ ఎఐసిసి కాంగ్రెస్ పార్టీ అదివాసీజాతీయ ఉపాద్యక్షులు బెల్లయ్యనాయక్, రాష్ట్రప్రదానకార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి. మురళీనాయక్,ఎస్టీసెల్ రాష్ట్రకార్యదర్శి గుగులోత్ వెంట్‌నాయక్.డోర్నకల్ నాయకులు నెహ్రూనాయక్ రామచంద్రునాయక్,సురేష్ చుక్కల ఉదయ్‌చందర్,జిన్నారెడ్డి వెంటేశ్వర్లు. ఘనపురపు అంజయ్య, ప్రసాద్,బానోత్ రామునాయక్ వెంకటేశ్వర్లు, ‾జూలకంటి సీతారాంరెడ్డి, వెంటనారాయణ, కంబాల ముసలయ్య, శ్రీనివాసరెడ్డి,లతోపాటు జిల్లాలోని అన్నిమండలాలఅద్యక్షులు పాల్గోన్నారు.

# ఏజెన్సీలో అభివృద్ధి పనులపై పర్యవేక్షణ జరగాలి

**-మంచినీళ్ల సమస్య పరిష్కరించాలి**

**-సీపీఎం జిల్లా కార్యదర్శి**

**అన్నవరపు కనకయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 1:*
పినపాక ఏజెన్సీలో జరుగుతున్న అభివృద్ధిపనులపై పర్యవేక్షణ జరగాలని, జరుగుతున్న నిర్మాణ పనులను క్వాలిటీ అధికారులు పరిశీలించాలని, నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో సీపీఎం నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే పినపాక నియోజకవర్గానికి పెద్దమొత్తంలో



అభివృద్ధి పనులకు నిధులు విడుదలైనట్లు తెలిసిందని, అభివృద్ధి పనుల్లో నాణ్యత లేకుంటే ప్రజా ధనం దుర్వినియోగం అవుతుందని అన్నారు. ఆయా సంబంధిత శాఖల అధికారులు నిర్మాణ పనులు నాణ్యతతో జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్ల సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మంచి నీళ్ల సమస్య పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సారపాకలో మంచి నీళ్ల సమస్య అధికంగా ఉందన్నారు. దళిత, ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు. ఈ సమావేశంలో నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు, కొడిశాల రాములు, పాయం నర్సింహారావు, బత్తుల వెంకటేశ్వర్లు, కొముురం కాంతారావు, సత్రపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి ఉత్తమ బహుమతి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాలలో బీఏ రెండవ సంవత్సరం చదువుతున్న పి.మానస్విత మార్చి 18నుంచి 24వ తేదీ వరకు చత్తీస్‌గడ్ బిలాస్పూర్‌లోని గురుగాస్‌సెంట్రల్ విద్యాలయంలో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు అనే అంశంపై చేపట్టిన కార్యక్రమంలో ఉత్తమ విద్యార్థిగా బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విద్యార్థికి సర్టిఫికెట్ అందచేసి అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు చదువుతోపాటు ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక సంబంధిత కార్యక్రమాలను కూడా చేపడుతున్నారని విద్యార్థులకు సమాజంపట్ల అవగాహన పెంపొందడానికి, విద్యార్థులలో సోదర భావాన్ని పెంచడానికి ఇటువంటి శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు.

# కేయూ గణితశాస్త్ర విభాగ పరిశోధకుడు అనుమల్ల సత్యనారాయణకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*



కేయూ గణితశాస్త్ర విభాగ పరిశోధకుడు అనుమల్ల సత్యనారాయణకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ అనుమల్ల సత్యనారాయణ రేలియబిలిటి ఎనాలిసిస్ ఆఫ్ స్ట్రక్చులర్ మెంబర్స్ ఫర్ స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ అనే అంశంపై విభాగ సహా ఆచార్యులు డాక్టర్ ఎం.తిరుమలదేవి పర్యవేక్షణలో పూర్తిచేశారు. ప్రస్తుతం డాక్టర్ అనుమల్ల సత్యనారాయణ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కరీంనగర్‌లో గణితశాస్త్ర విభాగం లో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

# పౌషికాహారంతో రక్తహీనత దూరం

*మరిపెడ, ఏప్రిల్01, ప్రభాతవార్త*
గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బలమైన పౌష్టికాహారం తీసుకోవడంతో రక్తహీనతకు లోనవకుండా సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటారని డిడబ్ల్యువో ఆర్.వరలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో సిడిపివో కె.శిరీష ఆధ్వర్యంలో మానుకోట మహిళ శిశుమాసోత్సవాలు, అంతర్జాతీయ చిరుధాన్యాలు–2023 సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సిందూరకుమారి, డిడబ్ల్యువో ఆర్.వరలక్ష్మిలు చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రసాన, గర్భిణీలకు స్త్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఆహారలోపాన్ని నివారించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, సఖి జిల్లా కోఆర్డినేటర్ శ్రావణి, కౌన్సిలర్ ఎడెల్లి పరుశురాములు, కోఆప్షన్ సభ్యుడు నాగేశ్వర్‌రావు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేటను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నాం..

**- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 4, 5, 5, 7, 16, 17, 23, 24 వార్డుల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలచే మొదటి దశ ఆత్మీయ సమ్మేలనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా అరకొర నిధులతో అభివృద్ధికి నోచుకోని నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని రోడ్లు, విద్య, వైద్యం, త్రాగునీటి కల్పన, మొదలగు రంగాల్లో ఎంతో పురోగతి సాధించాం. వాటిలో భాగంగా పట్టణంలో 12 కిలో మీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ రూ. 5 కోట్లతో నూతనంగా నిర్మించి త్వరలో ప్రారంభం కానున్న ఆడిటోరియం. రూ. ఐదు కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజిటెబుల్ మార్కెట్. పట్టణ ప్రాంత ప్రజలకు సరిపడా త్రాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ వాటర్ స్కీం కింద రూ.43 కోట్లతో నూతన ఫైప్ లైన్లతో పాటు అధిక లీటర్ల వాటర్ స్టోరేజ్ సామర్థ్యం గల ట్యాంకులు



నిర్మాణం జరిగింది. మూడు కోట్ల రూపాయలతో మినీ స్టేడియంను అభివృద్ధి చేసాం. అన్ని రకాల శస్త్ర చికిత్స, వైద్య పరీక్షలను అందుబాటులోకి తెస్తూ రూ.70 కోట్లతో జిల్లా ఆసుపత్రి అభివృద్ధి జరుగుతుందన్నారు. మోడ్రన్ టెక్నలాజికల్ మెడికల్ ఎక్విప్మెంట్ ఏర్పాటు. టి-హబ్ కొరకు రూ.10 కోట్లు, రూ.40 కోట్ల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఎక్కడా లేని విధంగా ఇంటింటికి పీఎస్‌జీ గ్యాస్ ఏర్పాటు స్మశాన వాటికల ఆధునీకరణ, అధునాతన హంగులతో పట్టణ లైబ్రరీ, రూ. నాలుగు కోట్లతో నర్సంపేట సివిల్ జడ్జ్ కోర్టు నిర్మాణం పట్టణంలో ప్రధాన జంక్షన్‌ల ఏర్పాటు పనులు, కుమ్మరికుంట పార్క్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనకై నిరంతర శిక్షణ నైపుణ్యత కొరకు కార్యక్రమాలు చేపట్టాం. కరోనా సమయంలో ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు లాంటి సామాజిక కార్యక్రమాలతో పాటు అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలను మంజూరు చేశాము. వాటి నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి. గతంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన టౌన్ డెవలప్మెంట్ ప్లానింగ్ బ్రోచర్‌లో రూ.50 కోట్ల అభివృద్ధికి సంబంధించిన హామేనే ఇచ్చాము. కానీ ముఖ్యమంత్రి కేసిఆర్, ఐటి అండ్ పురపాకల శాఖ మంత్రి కేటిఆర్ సహకారంతో నర్సంపేట పట్టణ అభివృద్ధి కొరకు రూ.100 కోట్లకు పైగా నిధులను తెచ్చామన్నారు. మరో మూడు లేదా నాలుగు నెలల్లో పెండింగ్ పనులను పూర్తి చేసి అతి తక్కువ కాలంలో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి నల్లా మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, నాయకులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, ఆయా క్లస్టర్ ఇంచార్జిలు, క్లస్టర్ బాద్యులు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# వసతి గృహాలను కాపాడుకోవడం అందరి బాధ్యత: జిల్లా అధికారి రవీందర్‌రెడ్డి

నల్లబెల్లి, ఏప్రిల్ 1,ప్రభాతవార్త

బడుగు బలహీణ వర్గాల విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహాలను ప్రతి వ్యక్తి బాధ్యతగా కాపాడుకోవాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సిహెచ్ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శనివారం స్థానిక బీసీ వసతి గృహంలో వార్డెన్ పి. భాస్కర్ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పించిన వసతులను సక్రమంగా సద్వినియోగ పర్చుకొని కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని ఆయన సూచించారు. పదో తరగతి పరీక్షల్లో జీపీఏ 10/10 సాధించడంతో పాటు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి సమాజంలోని సుస్థిర స్థానం కల్పించికునేందుకు విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి చదువుకున్న పాఠశాలకు వసతి గృహానికి ఉన్న ఊరికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం హాస్టల్ సిబ్బంది సాంబమూర్తి విద్యార్థులకు తన సొంత ఖర్చులతో పరీక్షా ఫ్యాడులతో పాటు కంపాక్స్ కిట్‌లు మెమోంటోలను అందజేయగా జిల్లా అధికారి చేతుల మీదుగా హాస్టల్ విద్యార్థులకు



అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, హెచ్‌డబ్ల్యూవో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు డీ.వీరన్న, హెచ్‌డబ్ల్యూవో కే.అర్జున్, నర్సంపేట, నల్లబెల్లి నాల్గోతరగతి సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొన్నారు.

# పోషకాహార లోపాన్ని నియంత్రించాలి

**- ఎమ్మెల్యే పెద్ది**



నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

పోషకాహార లోపాన్ని నియంత్రించేందుకు అంగన్‌వాడి కేంద్రాలు కృషి చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వరకు పోషణ పక్షం సంవత్సరం 2023 సందర్భంగా ఐసిడిఎస్ నర్సంపేట సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాలలో చురుకుగా ఉన్న పిల్లలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా సర్టిపికెట్లు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన పూర్వీకుల ఆహారపు అలవాట్లు, వారి జీవనశైలి మళ్లి మొదలవుతుందని అన్నారు. అనేక రకాల అనారోగ్య సమస్యలకు కారణాలకు ఆరోగ్య సంస్థ వారు సేకరించిన మీదట మనం తీసుకునే ఆహారమే మూలమని దానిలో చిరుధాన్యాలు చాలా ముఖ్యమని ఆధ్యాయంలో తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డబ్ల్యూవో వీ.శారద, నర్సంపేట సిడిపివో రాధిక, ఏసీడీపీవోలు విద్య, హేమలత, సూపర్వైజర్, పీ. ఝూన్సీ, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, గ్రంధాలయ డైరెక్టర్ కౌన్సిలర్ రాయిడి కీర్తి దుశ్యంత్‌రెడ్డి, అంగన్వాడి ప్రజాఎక్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ, బత్తిని శిరీష, నర్సంపేట సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, తల్లులు వారి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట అభివృద్ధిపై ఎమ్మెల్యే మాట్లాడటం హాస్యాస్పదం

**- దుమ్ము రోడ్లు, అద్వాన రహదారులు అభివృద్ధికి నిదర్శనమా..?**

**- అభివృద్ధిపై బహిరంగ విచారణకు సిద్ధం**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్‌నాయక్**

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల అభివృద్ధికి గత పాలకులు అడ్డుపడ్డారని తాను అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అంటూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ సమ్మేళన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే చేసిన వాఖ్యల పట్ల ఘాటుగా స్పందించారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో చేసిన పనులే ఇప్పటికి నిలిచి ఉన్నాయన్నారు. నాలుగు గ్రామాల్లో ఎత్తి పోతల పథకం ద్వారా నీటిని తరళించామని, రోడ్ల నిర్మాణం, మోడల్ పాఠశాల నిర్మాణం, నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణి చేయడమే గాక అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఇవే కాక మరెన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. అలాంటి అభివృద్ధి పనులు చేసినప్పుడు ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నాడో అర్థం కాలేదన్నారు. కాగా మండలంలో ప్రధాన రహదారులు దుమ్ము రేపుతూ కంకర తేలి అద్వానంగా మారిపోయాయన్నారు. ఈ రోడ్లతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ఇదిగో వచ్చే అదిగో వచ్చే అంటున్నారు తప్పా రోడ్లు పోసిన దాఖలాలు లేవన్నారు. కేంద్రం ఇచ్చే ఉపాధి నిధులతో సీసీ రోడ్లు తప్పా బీటీ రోడ్ల నిర్మాణం మరిచారన్నారు. దీనికి అధికార పాకులే కారకులేన్నారు. అధికార టిఆర్ఎసన ప్రభుత్వంలో మండల అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. దీనిపై తాము ఎలాంటి బహిరంగ చర్చకుసిద్ధంగా ఉన్నారు.

# మహిళా సాధికారతే బిజెపి లక్ష్యం



నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

దేశంలో మహిళల్లో పురోగతి సాధించే వారి సాధికారతకు కృషి చేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని అందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, కేరళ రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు నివేదిత సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం పట్టణంలోని పద్మశాలీ గార్డెన్‌లో బిజెపి అనుబంధ సంఘం మహిళా మోర్చా కార్యకర్తల సదస్సు జిల్లా అధ్యక్షురాలు బండారి కళ్యాని అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన నివేదిత మాట్లాడుతూ దేశంలో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఇంకా ఆర్థిక పరిపృష్టి సాధించడానికి ఆరోగ్యవంతమైన భారత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోడి ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశపెట్టిందని దీని ద్వారా పేద ప్రజలకు ఒక కుటుంబం ప్రతీ సంవత్సరం రూపాయలు ఐదు లక్షలు వైద్యానికి ఖర్చు పెట్టుకోవచ్చని కార్పొరేట్ ఆసుపత్రులల్లో వైద్య సేవలు ఉచితంగా పొందవచ్చన్నారు. అదేవిధంగా ఆవాస్ యోజన పథకం, ఫసల్ భీమా యోజన పథకం స్వచ్ఛ భారత్, ఉపాధిహామి పథకం ఇలా ఎన్నో పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలన్ని తాము అమలు చేసుకుంటామని చెబుతూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి అభివృద్ధి పనితో పాటు ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయని ఇట్టి విషయాన్ని బిజెపి పార్టీ కార్యకర్తలు, మహిళా మోర్చా కార్యకర్తలు గ్రామాల ప్రజలకు తెలియపర్చాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు చెప్పడానికే మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం బాగుంటుందని తద్వారా దేశం అభివృద్ధి పథంలో నడుస్తుదనే లక్ష్యంతోనే ప్రధాన మంత్రి మోడి రాజకీయాలకు అతీంగా అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సదస్సులో మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కొండేటి శ్రీధర్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి తదితరులు పాల్గొన్నారు.

# సందర్శించారు... చర్యలు మరిచారు

## అక్రమ దారునికి నోటీసు ఇవ్వలేదు ఎందుకో..?

నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండలంలోని మహేశ్వరం శివారు ఎస్సారెస్పీ కాల్వపై అక్రమ కట్టడం కట్టిన అక్రమణ దారునికి సాగు నీటి అధికారులు సహకరించడంలో ఉన్న ఆంతర్యం ఏమిటో అని పలువురు విమర్శిస్తున్నారు. వ్యవసాయ రంగానికి సాగునీటి కాల్వలు నిర్మిస్తే ఆ కాల్వల ద్వారా రైతుల పంటలకు నీరందించాల్సి ఉండగా మహేశ్వరం శివారులో ఓ ప్రముఖ ప్రైవేటు వైద్యుడు కాల్వ పక్కనే తాను ఇల్లు నిర్మించుకున్నాడు. అనంతరం మరో ఇంటి నిర్మాణం చేసే క్రమంలో కాల్వ కట్టపై స్లాబు వేసి ఇరువైపుల ఉన్న స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టారు. ఇట్టి విషయమైన సాగునీటి అధికారులు, ఈఈ, ఎఇ, డీఈలు శుక్రవారం సందర్శించి కట్టడాన్ని తొలగించాలని లేకుంటే నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. కానీ అక్రమ దారుడు మాత్రం తనకేం కాదులే అంటూ దీమా వలకపోస్తున్నారు. వ్యవసాయదారులు కాల్వలపై ఏమాత్రం చిన్న చిన్న నిర్మాణాల చేసినా సాగునీటి కోసం ఏమైనా నిర్మాణాలు చేస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకునే అధికారులు సమాజంలో పరపతి గల వ్యక్తులు ప్రజాప్రతినిదులు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు అక్రమణలు చేస్తే మాత్రం చర్యలు తీసుకోవడంలో వెనుకాడుతుంటారు ఎందుకో అనే ఆశ్చర్యాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను కూల్చివేయాలని లేకుంటే రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని అధికారుల అలసత్వాన్ని ఎండకడుతామని హెచ్చరిస్తున్నారు.




# రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లా కు సరైన గుర్తింపు

**మల్లంపల్లి సర్పంచ్, కార్యదర్శులు అభినందనీయులు**

**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్**



**ములుగు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన మల్లంపల్లి సర్పంచ్ చంద కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి పోలు రాజులతో పాటు పాలకమండలి సభ్యులు అభినందనీయులని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ రాష్ట్రస్థాయి అవార్డుకు మల్లంపల్లి గ్రామ పంచాయతీ ఎంపిక కావడంతో, హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్శిటీ ఆడిటోరియంలో శుక్రవారం మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావుల చేతుల మీదుగా సర్పంచ్, కార్యదర్శులు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పంచా యతీ కార్యదర్శులు ఎంపీపీ ఆధ్వర్యంలో ములుగు ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశపు హాలులో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీతో పాటు డిఎల్‌పిఓ దేవరాజ్, ఎంపీడీఓ ఎండీ . ఇక్బాల్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి పోలు రాజుకు శాలువా, మెమొంటోతో అంజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మల్లంపల్లికి గుర్తింపు తీసుకువచ్చి అవార్డు తీసుకున్న కార్యదర్శి పోలు రాజు సేవలు శ్లాఘనీయమని తెలిపారు. పంచాయతీ కార్యదర్శిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పంచాయతీ కార్యదర్శి పోలు రాజును, సర్పంచ్ చంద కుమారస్వామిని పలువురు ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు. రాజు కార్యదర్శిగా విధుల్లో చేరినప్పటి నుండి ఆయన ములుగు జిల్లాలోని నార్లాపూర్, ఇంచర్ల, మల్లంపల్లి గ్రామాలలో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఆయన పనిచేసిన నార్లాపూర్, ఇంచర్ల గ్రామాలు ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికయ్యాయని ఆమె అన్నారు. మల్లంపల్లి గ్రామం జాతీయ స్థాయిలో అవార్డు వచ్చే దిశగా మరింత కృషి చేయాలని తెలిపారు. ములుగు జిల్లా పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులుగా, టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శిగా ఉంటూ అటు తమ విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తూనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ముందున్నాడని ఎంపీపీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సామల శ్రీనివాస్, అవార్డు గ్రహీత పోలు రాజు, పంచాయతీ కార్యదర్శులు రఘు, క్రిష్ణకాంత్, జ్యోతి, కోటేశ్వర్, సంతోష్, మహేందర్, నిరంజన్ రెడ్డి, రుక్షానా లతో పాటు 32 మంది కార్యదర్శులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**



**ములుగు జిల్లా ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా ములుగు జిల్లాలో 10వ తరగతి పరీక్షలు జరిగే 21 పరీక్ష కేంద్రాల దగ్గర పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. 21 పరీక్షా కేంద్రాలలో 3170 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నరని, ఈ సందర్భంగా పరీక్షలు జరిగే రోజున భద్రతా చర్యల నిమిత్తం కొన్ని ముఖ్యమైన సూచనలు తప్పనిసరిగా అమలు చేయబడునని జిల్లా ఎస్పీ తెలిపారు. 10వ తరగతి పరీక్షలు గతంలో 11 పేపర్లుగా ఉండగా వాటిని 6 పేపర్లుగా ఎస్ఎస్‌సీ బోర్డు కుదించడం జరిగిందనీ, కాంపోసిట్ తెలుగు, సైన్స్ పేపర్ పరీక్ష రోజున పరీక్ష జరుగు సమయం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:50 గంటల వరకు నిర్వహించబడునని, ఈ విషయాన్ని విద్యార్థులు గ్రహించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షాలు వ్రాయాలని, ఎవరూ కూడా వత్తిడికి గురి కావద్దు అని సూచించారు. పరీక్షల దృష్ట్యా ప్రజలు, విద్యార్థులు పోలీస్ వారి సూచనలూ పాటించి సహకరించాలని ఎస్పీ సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ విధించబడును, ఇద్దరూ అంతకంటే ఎక్కువ మంది గుమికూడ రాదని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి ప్రవేశము కలదని, గేటు మూసిన తర్వాత లోపలికి అనుమతించరని అన్నారు. విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్, ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ కూడా పరీక్ష కేంద్రములోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచెస్‌కి అనుమతి లేదని అన్నారు. పరీక్షా కేంద్రములో ఏమైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు డయాల్ 100 గాని, లేక సంబంధిత పోలీసులకు గానీ ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాల దిశగా పయనించాలని కోరుతూ 10వ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు బూత్ సమ్మేళన్ కార్యక్రమం



**-ముఖ్యఅతిథిలుగా భాజపా ర్త్రాష అధ్యక్షులు బండి సంజయ్, ర్త్రాష వ్యవహారాల సహ ఇంచార్జి సునీల్ బన్సల్**

**ములుగు జిల్లా ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ ములుగు నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ సభ్యుల సమ్మేళన కార్యక్రమాన్ని ములుగు పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని బిజెపి ములుగు జిల్లా ఇన్చార్జి బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ములుగు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో నిర్వహించినటువంటి స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ ద్వారా మంచి ఫలితం వచ్చిందని, ములుగు నియోజకవర్గంలో ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పోలింగ్ బూత్ స్థాయి వరకు కమలం గుర్తుని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు క్షేత్రస్థాయి వరకు కేడర్‌ని గుర్తించేందుకు మీటింగ్స్ దోహదపడ్డాయిని వారన్నారు. అందులో భాగంగానే ములుగు నియోజకవర్గాన్ని ఒక మోడల్‌గా తీసుకొని నియోజకవర్గ స్థాయి బూత్ సభ్యుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఈ యొక్క సమ్మేళన కార్యక్రమలో నియోజకవవర్గంలోని బూత్ కమిటీ సభ్యులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర వ్యవహారల సహ ఇంచార్జి సునీల్ బన్సల్ పాల్గొని బూత్ కమిటీ సభ్యులకి దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్ భూక్య రాజునాయక్, మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి చెల్లూరు మహేందర్, సహకార కార్యదర్శి చింతలపూడి చిన్న కొండారెడ్డి, ప్రచార కార్యదర్శి దొంతిరెడ్డి రవిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిషన్ మండల అధ్యక్షుడిగా శ్రీధర్ ఎన్నిక

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
జాతీయ మానవ హక్కుల కమిషన్ కన్నాయిగూడెం మండల అధ్యక్షుడిగా తాడూరి శ్రీధర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ముదురుకోళ్ల బిక్షపతి ఎన్నికయ్యారు. అనంతరం ఎన్‌హెచ్ఆర్‌సి కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు తాడూరి శ్రీధర్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కన్నాయిగూడెం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాడుతానని అన్నారు.

# మృతుని కుటుంబానికి శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్ చేయుత



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలం, రమణక్కపేట గ్రామంలోని నిరుపేద కుటుంబంకు చెందిన రావుల బతకయ్య(70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులు పరామర్శించి మనో ధైర్యం కల్పించి, దశ దిన కర్మల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయంగా నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ సేవుల మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, బోడ ప్రవీణ్, కర్రీ వెంకట్, కనుకుంట్ల నాగరాజు, మంచాల నాగేంద్రకుమార్, మునిగేల మహేష్, గుమ్మల వీరస్వామి, ఇప్ప సమ్మయ్య, రావుల కేశవరావు, నిట్ట రవి, మోహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడికుంట భూమిని పరిశీలించిన అధికారులు

**కుంట సర్వే నెంబర్‌ల గుర్తింపు**

**గుడికుంట భూమిని కాపాడుతాం**

**ములుగు ఐబి డీఈ రవీందర్ రెడ్డి**



**ములుగు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గుడికుంట భూములను ఐబి అధికారులు, రెవెన్యూ అధికారులు శనివారం సందర్శించారు. నీటిపారుదల శాఖ డీఈ పాడి రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఇన్స్‌పెక్టర్ సర్వేయర్ రాజనర్సయ్యలతో పాటు ఆర్.ఐ రాజమణి, ఏఈలు కుంట వద్దకు చేరుకొని మ్యాప్ ప్రకారం సర్వే నిర్వహించారు. గుడికుంట మొత్తం భూమి 39 ఎకరాల 30 గుంటలు కాగా కొంత కాలువల కిందపోయింది. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ డీఈ రవీందర్ రెడ్డి ప్రభాతవార్తతో మాటా్లడుతూ కుంటకు సంబంధించిన భూమిని నిబంధనల మేరకు కాపాడుతామని అన్నారు. కుంటకు సంబంధించిన భూముల సర్వే నెంబర్లు గుర్తించామని మళ్లీ ఒకరోజు పూర్తి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన భూమిని ఎవరు కబ్జా చేసిన ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సరే ్వ సందర్భంగా రెవెన్యూ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు, మాజీ సర్పంచ్ చాతరాజు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# రెండవ విడత గొర్రెల పంపిణీకి కట్టుదిట్టమైన చర్యలు


**-రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**-3.38లక్షల లబ్దిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీకి ప్రణాళిక**

**-ఏప్రిల్ 30 వరకు జీఓ నెంబర్ 58, 59 క్రింద నూతన దరఖాస్తుల ఆహ్వానం**

**-భూముల క్రమబద్ధీకరణకు కటాఫ్ తేదీ 2020 జూన్ 02 వరకు పొడిగింపు**

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరతిగతిన లబ్ధిదారుల కేటాయింపు పూర్తి చేయాలి**



ములుగు జిల్లా ప్రభాతవార్త:

హైదరాబాద్ నుండి రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నత అధికారులతో కలిసి రెండవ విడత గొర్రెల పంపిణీ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58,59,76,118 ప్రభుత్వ జిఓల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడు భూములపై జిల్లా కలెక్టర్‌లతో శనివారం వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. గ్రామాలలో సంపద పెంచే దిశగా సీఎం కేసీఆర్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రతి గొర్రెకు భీమా సౌకర్యం, జియో ట్యారింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి జిల్లాలో వెంటనే గొర్రెల రవాణా కోసం టెండర్లు చేపట్టాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గొర్రెల కొనుగోలుకు సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, కలెక్టర్‌ల ఆధ్వర్యంలో పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇంటి పట్టాల పంపిణీ కోసం సేకరించి ఖాళీగా ఉన్న భూముల వివరాలను నూతనంగా రూపొందించిన పోర్టల్‌లో నమోదు చేయాలని, ఈ పోర్టల్‌లో నూతన ఎంట్రీలు, ఎడిట్, కన్ఫర్మేషన్ విభాగాలు ఉన్నాయని, ఎంఆర్ఓలు నమోదు చేసిన వివరాలు ఆర్డిఓ ధృవీకరించాలని, ఈ ప్రక్రియ మూడు రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. భూముల క్రమబద్దీకరణ అంశానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 58, 59, 76, 118లకు సంబంధించి పురోగతిపై సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59కు సంబంధించి క్రమబద్ధికరణ రుసుము వసూలుపై శ్రద్ధ వహించాలని, త్వరితగతిన రుసుం వసూలు పూర్తి చేసి పట్టాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి సెంటర్‌లో సుమారు 150 మందికి ప్రతిరోజు పరీక్షలు చేసేలా ప్రణాళిక రూపొందించుకొని రీడింగ్ గ్లాస్, ప్రిస్కిప్షన్ గ్లాస్ పెండింగ్‌లో లేకుండా పరీక్షలు చేయించుకున్న వారికి పంపిణీ చేయాలని ఆదేశించారు. ములుగు, తాడ్వాయి మండలం తహసిల్దార్లకు ఎస్సీ కమ్యూనిటీ సంబంధించిన గృహాల పూర్తి సమాచారం అందించాలని అన్నారు. ప్రభుత్వ భూములు జీవో 59, 59 ప్రకారం మీసేవ ద్వారా రెగ్యులరైజేషన్ కొరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు ఏప్రిల్ 30 వరకు అవకాశం ఉందని రాష్ట్ర పవు సంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ అదిత్య, అదనపు కలెక్టర్ వై.వి.గణేష్‌తో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.

## గారడి మాటల ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**-డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో ప్రజలకు ఒరిగిందేంటి..?**

**-పోడు భూములకి పట్టాలపై మౌనమేంటి..?**

**-కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతుకి రుణమాఫీ ఏది..?**

**-నిరుద్యోగ భృతిపై మాట తప్పిన ప్రభుత్వం**

**-ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క**



ములుగు జిల్లా ప్రభాతవార్త:


మలుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో తొమ్మిదేళ్లుగా ప్రజలను ఊరిస్తూనే ఉన్నారని, స్వంత ఇంటి స్థలం ఉన్న వాళ్లకు ఇంటి నిర్మాణం కోసం నిధుల మంజూరు విషయమై ఇంతవరకు నిధులు ఇవ్వలేదన్నారు. బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదని తెలిపారు. నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3016 నిరుద్యోగ భృతి ఏమైందని అధికార పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కష్టపడి చదువుకున్న యువతకు ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందని, రాక రాక నోటిఫికేషన్లు వేస్తే పేపర్ లీకేజీ చేసి నిరుద్యోగ జీవితాలతో చెలగాటం ఆడుతున్నా ప్రభుత్వం లీకేజీ వెనుకాల ఉన్న వారిని కటినంగా శిక్షించాలని, దీని వెనుక ఉన్న పెద్దలను గుర్తించాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్య పరిష్కారం కోసం స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కుర్చీ వేసుకుని పోడు భూముల సమస్య పరిష్కారిస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కుర్చీ దొరకడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 40 ఏండ్లు నుండి పోడు భూములు సాగులో ఉన్న ఈ ప్రభుత్వం కనీసం పట్టాలు ఇవ్వలేదని కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అటవీ హక్కుల చట్టం తీసుకొచ్చి పట్టాలు ఇస్తే హరిత హారం పేరుతో పేదల భూములను ప్రభుత్వం గుంజుకుంటుందని, రైతు లేనిదే రాజ్యం లేదు. రైతును రాజు చెయ్యడమే లక్ష్యం అని ఎన్నికల సమయంలో ప్రగల్బాల్లు పలికిన కేసీఆర్ ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తాం అని రైతులను మోసం చేశారని, కేసీఆర్ మాయ మాటలు ఇక ప్రజలు నమ్మరు అని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2లక్షలు రుణమాపీ చేస్తాం అని, పోడు భూములకు పట్టాలు అందజేస్తామని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామని అన్నారు. కేవలం రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేసి పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడం కోసం ఒక్క అవకాశం ప్రజలు ఇవ్వాలని సీతక్క కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఎండి.చాంద్‌పాషా, ఎండీ అఫ్సర్‌ఫాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, బండి శ్రీనివాస్, జడ్పీటీసీ నామకరం చంద్ గాంధీ, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు విరేష్, ఎంపీటీసీ మవురపు తిరుపతిరెడ్డి, నల్లెల భరత్‌కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుమన్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు జనగాం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్**

ములుగు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :

దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు దుర్గం సూరయ్య లైబ్రరేరియన్ సమ్మక్క ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ చేతుల మీదుగా 5 రీడింగ్ కుర్చీలు, బుక్స్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన బాల్య మిత్రులు గోవింద్ నాయక్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్‌గా పదవీ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా తనవంతుగా కుర్చీలు, పుస్తకాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో గ్రంథాలయానికి నిరుద్యోగుల భవిష్యత్తు కోసం తన వంతుగా సహాయం అందిస్తానని పేర్కొన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయానికి కుర్చీలు, గైడ్ ్స, స్టడీ మెటీరియల్ పుస్తకాలు అందజేసినందుకు సూరయ్య సార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రేరియన్ సమ్మక్క, స్వీపర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# దున్నపోతుకు వినతి పత్రం అందజేసిన పాడిగేదెల లబ్దిదారులు

**హర్యాణాలో ఐదవ రోజు కొనసాగిన లబ్దిదారుల ఆంధోళనలు**

**హర్యాణలోనే వదిలి వచ్చిన అధికారులపై మండిపడుతున్న లబ్దిదారులు**



వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 01:

పాడితేదెల కొనుగోలు విషయంలో హర్యాణ వెల్లిన హన్మకొండ జిల్లా నల్లబెల్లి నెక్కొండ మండలాలకు చెందిన ఎస్సీ కార్పోరేషన్ మినీ డైరీ లబ్దిదారుల ఆంధోళనలు కొనసాగుతున్నాయి. హరియాణలో ఐదో జరిగిన నిరసన కార్యక్రమంలో బాగంగా కార్పోరేషన్ అధిఆకారుల మనుసు మారి తమకు నచ్చిన పాడిగేదెలను అందించేలా చూడాలని వినూత్నమైన రీతిలో దున్నపోతుకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ స్కీంలో భాగంగా నిరుపేద దళిత కుటుంబాలకు అర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మినీ డైరీ పథకం అధికారులు కమీషన్ల కక్కుర్తితో పక్కదారి పడుతుందని అన్నారు. ప్రభుత్వాలకు అపవాదు మూట కడుతున్న వరంగల్ హన్మకొండ జిల్లాల ఎస్సీ కార్పోరేషన్ అధికారులు ఈడిలు మాధవీలత, సురేశ్ కుమార్ సంబందిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. తాము సూచించిన పాడిగేదెలను కొనుగోలు చేసి ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల్లో నియమాలు ఉన్నాయని అధికారులు బలవంతంగా పనికి రాని గేదెలను కాకుండా నాణ్యమైన గేదెలను కొనుగోలు చేసి లబ్దిదారులకు అందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐదు రోజులు హర్యాణలో నిరసనలు చేసినా ఫలితం లేకుండా పోయిందని అధికారులు కావాలనే లబ్దిదారులపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడ్డారని అవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పోరేషన్ అధికారులు కమీషన్ల దాహానికి నిరుపేద దళితులు బలి అయ్యారని ఇప్పటికైనా రాష్ట్ర స్థాయిలో ఎస్సీ కార్పోరేషన్ అధికారులు చొరవ తీసుకుని నిరుపేద లబ్దిదారులలైన దళితులకు న్యాయం చేయాలని ప్రాధేయ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు మాదాసి సురేశ్, గంగారపు లింగయ్య, మందపల్లి శ్రీనివాస్, పరికి కోర్నేల్, వేల్పు గొండ నర్సయ్య, వందపల్లి నర్సయ్య, కొమ్ము వెంకన్న, మన్నె మల్లయ్య, మాదాసి స్వామి, గిన్నారపు మైబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చదివేలా కృషి చేయాలి



నడికూడ.ప్రభాతవార్త:

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని నడికూడ మండలం పులిగిల్ల గ్రామ సర్పంచ్ పాలకుర్తి సదానందం గౌడ్ పేర్కొన్నారు.గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల తలి ్లదండ్రుల సమావేశంలో ముఖ్య అతిదులుగా స్థానిక గ్రామ సర ్పంచ్ పాలకుర్తి సదానందం పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా పాఠశాలలో అత్యుత్తమ చేతిరాత కనబర్చిన విదార్థులకు గోల్డ్‌మెడల్ సర్టిఫికెట్స్ సర్పంచ్ సదానందంతో పాటు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, సంపత్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు ఉసిడ రైటింగ్ నేర్పించి ప్రతిభగల విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించిన భవాని శంకర్‌లను వారు అభినందించారు. అనంతరం సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని పులిగిల్ల గ్రామంలోని ప్రతీ విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివాలని సర్పంచ్ కోరారు.ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివే విదంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ రఘు, గ్రాఫా లజీ ట్రైనర్ వ్యక్తిగత వికాస నిపుణులు భవాని శంకర్, ఉపాద్యా యులు రాజు, స్వరూప, సతీష్, మహేందర్, సునీత, కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యా అభిమానులు పాల్గొన్నారు.

## భద్రకాళి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**



ప్రభాతవార్త-పోచమ్మమైధాన్:

భద్రకాళి బండ్, పోతననగర్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. భద్రకాళి బండ్ ఫ్రంట్ సైడ్ ప్రోమేడ్‌ఫోర్ షోర్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతి పరిశీలించారు. గానైట్ ఫ్లోరింగ్, ప్రధాన ముఖద్వారం, శిల్ప సుందరీకరణ, మార్గం తదితర పనులను పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలన్నారు. పోతన విజ్ఞాన పీఠం వద్ద డ్రైవ్ వెడల్పు, రామన్నపేట సమీప ప్రాంతాలు భవిష్యత్తులో వదర నీటితో ముంపునకు గురి కాకుండా ప్రస్తుతం ఉన్న పోతన మురుగు కాలువలకు సమాంతరంగా మరొక డ్రైన్ నిర్మించుటకు ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ అంజనేయులు, బల్దియా ఈఈ రాజయ్య, ఇరిగేషర్ రిటైర్డ్ ఈఎన్‌సి విజయ్ ప్రకాష్, స్మార్ట్ సిటి ప్రతినిధి ఆనంద్ ఒలేటి, ఇరిగేషన్ డీఈలు, హర్షవర్ధన్, మదుసుదన్, బల్దియా డీఈ రవికుమార్, ఏఇ కార్తిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పోషకాహారాన్ని తీసుకోవాలి



ఖిలావరంగల్, ఏప్రిల్01, ప్రభాతవార్త

మహిళలందరు పోషకాహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని కార్పోరేటర్ బోగి సువర్ణసురేష్ అన్నారు. శనివారం తూర్పుకోట అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన పోషణ అభియాన్ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. గర్భిణీలు, చిన్నపిల్లలు, బాలింతలకు పోషక ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. అంగన్వాడీ సెంటర్‌లలో పాలు, గ్రుడ్లు, బాలామృతం, పప్పులు తదితర పోషక విలువలు కలిగిన పదార్థాలు అందుబాటులో ఉంటాయని అర్హులందరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వర్ణలత, శోభ, రమాదేవి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## రజక సంఘం నాయకుల సంతాపం

నడికూడ,ప్రభాతవార్త:



బీజెపి రజక సెల్ రాష్ట్ర అద్యక్షుడు కొన్నె సంపత్ తల్లి కొన్నె రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారిని రజక సంఘాల ఉమ్మడి జిల్లా అద్యక్షుడు,నడికూడ మండల బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి సంతాపం తెలిపి వారి బౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వీరితో పాటు రజక సంఘాల రాష్ట్ర చైర్మన్ అక్కరాజు శ్రీనావాస్.కరీంనగర్ జిల్లా అద్యక్షుడు దుబ్బాక రమేష్,నాయకులు కతెరపల్లి దామోదర్,రాచర్ల కిరణ్,సంగెం శ్రీనివాస్,ఐలేష్,కుమార్‌లు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఇంచార్జ్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 22వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా కార్యకర్త బోడకుంట్ల భావన మామ అయిన బోడకుంట్ల సాంబయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామి ఇవ్వడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించిన 22వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మావురపు గీత విజయ్‌భాస్కర్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, జన్ను ప్రమోద్, చుంచు ప్రభు, సదానందం, వంశీ సుధాకర్, సురేష్, సన్నీ, మహిళా అధ్యక్షురాలు రొయ్యల పావని, స్వరూప, ఉమ, బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



వరంగల్ మట్టెవాడ పోలీస్‌స్టేషన్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్. వెంకటేశ్వర్లు, శివనగర్ లోని తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చంతో పాటు స్వీటు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ వారికి శుభాకాంక్షలు తెలిపి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన సూచించారు.

జనగామ వార్త

# సీపీఐ ప్రజాపోరు యాత్ర సభకు చాడా రాక..

**- మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి**

**జనగామ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణ విభజన సందర్భంగా పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలు బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వేకోచ్ ఫ్యాక్టరీ గిరిజన విశ్వవిద్యాలయం వంటి హామీలు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో సీపీఐ ప్రజా ఊరు యాత్రకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర బయ్యారంలో బయలుదేరి అనేక మండలాలు తిరుగుతూ ఈనెల 2వ తేదీన జనగామ జిల్లాకు రావడం జరుగుతుందని, ఈ యాత్ర సందర్భంగా జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇండ్లు, ఇండ్ల స్థలాలు,



దళితబంధు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. ప్రజా ఊరు యాత్ర మూడవ తేదీ ఉదయం 9గంటలకు నర్మెట నుంచి బయలుదేరి ఉదయం 10గంటలకు జనగామ వడ్లకొండ రోడ్డువద్దకు చేరుకుని అక్కడి నుంచిజనగామ ఆర్టీసీ చౌరస్తా వద్ద పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ఉదయం 11గంటలకు జరుగు బహిరంగ సభలో మాజీ శాసనసభ్యులు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని పోరుజాత ఉద్దేశాన్ని ప్రజలకు వివరిస్తారని తెలిపారు. భోజన విరామం తరువాత నెల్లుట్ల కుందారం మీదుగా కొలుకొండ, తొర్రూరు మీదుగా పాలకుర్తి చేరుకుంటుందని, బొమ్మెర, ఇప్పగూడెం మీదుగా శివునిపల్లి చేరుకుంటుందని అన్నారు. అక్కడి నుంచి రాత్రి 6గంటల నుంచి 8గంటల వరకు శివునిపల్లి ఘన్‌పూర్‌లో ప్రజలతో మాట్లాడి అక్కడే బస చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పాతూరి సుగుణమ్మ, ఆదిసాయన్న, ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, జీడి ఎల్లయ్య, జువారి రమేష్, చల్లోజు మల్లేశం పాతూరి ప్రశాంత్, కుమారస్వామి, పైసారా ములు, విజయ, చామకూర యాకూబ్ పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై తల్లులు శ్రద్ధ వహించాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** మండలంలోని తాటికొండ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ చల్ల ఉమాసుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లలతో సహా పెద్దలు కూడా చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. వాటిలో గల పోషకాల వల్ల మనకుఎటువంటి జబ్బులు రాకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రోత్ మానిటరింగ్ పరికరాలతో ఆరునెలలు, మూడుసంవత్సరాలు, మూడునుంచి ఐదు సంవత్సరాల వయసులో ఆరోగ్యవంతమైన పిల్లలను గుర్తించడం జరిగింది. పిల్లల ర్యాంకింగ్ ఆటలలో గెలుపొందిన పిల్లలకు తల్లిదండ్రులకు వారిని ప్రోత్సహించడానికి సర్టిఫికెట్లు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా డివిజన్‌కేంద్రంలోని ఆరవ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ మునిగాల రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో సీడీపీవో ఫ్లోరెన్స్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా చిరుధాన్యాల పేర్ల గురించి వివరించారు. రాగులు, సజ్జలు, కొర్రలు, జొన్నలు మొదలగునవి శరీరంలో రక్తహీనత తగ్గే విధంగా చేస్తాయన్నారు. ఐరన్ ఎక్కువగా ఉండే ఖర్జూరా, ఆకుకూరలు, ఎండు ద్రాక్ష, బెల్లం, పల్లీలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, సూపర్‌వైజర్ సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మీ, అరుణ, పద్మ, ఆవ కార్యకర్తలు సరస్వతి, మాధవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థికస్వావలంభనే సీఎంకేసీఆర్ లక్ష్యం..

**- ఎమ్మెల్యే రాజయ్య**

**రఘునాథపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** మహిళల ఆర్థికస్వావలంభనే సీఎంకేసీఆర్ లక్ష్యంగా అడుగులు వేస్తున్నాడని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలోగల ప్రాథమిక పాఠశాల ఆవరణలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ నవభారతి మండల సమాఖ్య ద్వారా అంతర్జాతీయ మహిళా మాస దినోత్సవం సందర్భంగా మహిళలు నాడు నేడు అనే కార్యక్రమం సిహెచ్. దయాకర్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి డబ్బులు పొదుపు చేసుకునే మహిళలకుఆర్థిక స్వావలంభన సాధించడం కోసం సీఎం కేసీఆర్ బ్యాంకుల ద్వారా పావలా వడ్డీకే రుణాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే మహిళల పేరు మీద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, మహిళలకు ఆసరాపథకం ద్వారా ఆర్థిక చేయూత ఇవ్వడానికి వితంతు పెన్షన్స్, ఒంటరి మహిళలకు పెన్షన్లు, వృద్ధాప్య, బీడీ కార్మికులకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో మహిళలకు 50శాతం రిజర్వేషన్ అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, సర్పంచ్ గవాని విజయ, ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు, ఫాదర్ విజయపాల్, ఏపీఎం సారయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ విజయ్, పాక్స్ చైర్మన్ రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మండల కార్యదర్శి అశోక్, పార్టీ మహిళ నాయకురాళ్లు సునీత, రమాదేవి, రమ్య పాల్గొన్నారు.

# రైతులు పత్తిపంట సాగులో మెళకువలు పాటించాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** మండలంలోని మీదికొండ గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్‌లోని ప్రతి విభాగం ఆధ్వర్యంలో పత్తిపంట సాగులో మెళకువలు అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానంగా పత్తిని వానాకాలంలో నీటి వసతి గల ప్రాంతంలో మే నెలాఖరులో వేయాలన్నారు. జూన్ 15వరకు విత్తినచో అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. జూలై 20తరువాత విత్తినచో దిగుబడులు తగ్గుతాయని, చీల్కా నెలల్లో పత్తిని అధికసాంద్రత పద్ధతిలో సాగు చేసిన యెడల ఎకరాకు 9నుంచి 13క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చునని, పత్తి సాగుకు దుక్కిలో 150కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫెట్ లేదా 50కిలోల డీఏపీని వేసుకోవాలన్నారు. విత్తిన 20,40,60,80రోజులలో 25కిలోల యూరియా, పదికిలోల పొటాష్ వేయాలన్నారు.ప్రస్తుతం వరిని ఆశించిన కాండం కుళ్లు తెగులు నివారణకు ఒక ఎకరాకు 200మిల్లీ లీటర్ల రపాసికొనజోల్‌గాని 400గ్రాముల హెక్సాకొనోజోల్‌గానీ 500మిల్లీ లీటర్ల వాలిడేమైసిన్ వాడాలన్నారు. యాసంగిలో పత్తిసాగు చేయవద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరబోయిన మణెమ్మ, యాదగిరి, ప్రధాన శాస్త్రవేత్త డా.బి.రాంప్రసాద్, డా.వై.ప్రశాంత్, బి.మాధవి, డి.అశ్విని, డా.బి.అనిల్‌కుమార్, సమన్వయ కర్త దేశ్‌పాండే టీమ్ మేనేజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తాటిచెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** మండలంలోని శివునిపల్లి గ్రామంలో కలుపారే తాటిచెట్లను నరికిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నె వెంకటమల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా శనివారం వెంకటమల్లయ్య మాట్లాడుతూ మండలంలోని శివునిపల్లి గ్రామంలో సర్వేనంబర్ 62లోగల కల్లుపారే తాటిచెట్లను గతనెల 19వ తేదీన ఆదివారం రాత్రి వేముల ధ్రువతేజ వేముల రమాదేవి, అప్పలరాజు, సంధ్యారాణి జేసీబీ సహాయంతో తొలగించారన్నారు. ఈవిషయంపై శివునిపల్లి గీతకార్మికులు అదేనెల 20వ తేదీన ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్య తీసుకోలేదన్నారు. అందుకే జనగామ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శివునిపల్లి గ్రామంలో146కుటుంబాలు కల్లుగీత వృత్తిమీద ఆధారపడి ఉన్నాయని, కల్లుపారే చెట్లునరకడంవలన జీవనోపాధికోల్పోయి వారి కుటుంబాలు వీధినపడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి చట్టరిత్యా వారిపై చర్య తీసుకోవాలని కోరారు. దీనికి సూపరింటెండెంట్ కృష్ణప్రియ సానుకూలంగా స్పందించి గీతకార్మికులకు న్యాయం జరిగేవిధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గీతకార్మికులు వంగ శ్రీనివాస్, వంగ సురేష్, వంగ వేణు, తిరుపతి, నారాయణ, కుమారస్వామి, ఎల్లాగౌడ్, కూనూరు ఎల్లాగౌడ్, పల్లె అశోక్, మహేందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఆధార్‌ను విధిగా నవీకరించుకోవాలి



**జనగామ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** ఆధార్‌కార్డును ప్రతీ ఒక్కరూ విధిగా అప్‌డేట్ చేసుకోవలని జనగామ జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ చల్లా దుర్గారావు తెలిపారు. శనివారం జనగామ రెడ్డిస్ట్రీట్‌లోగల ఈసేవలో ఆధార్ సేవలపై పరిశీలన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016సంవత్సరంలోపు ఆధార్ నమోదు చేసుకున్న వారు తగు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని లేదంటే సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం వస్తుందని తెలిపారు. ఆధార్ నవీకరణ కోసం జిల్లా వ్యాప్తంగా 13మీ సేవా కేంద్రాలతోపాటు బ్యాంకులు, పోస్టాఫీసులు, తహసీల్దార్ కార్యాలయాలు వంటి మొత్తం 40వరకు ఆధార్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో కోరిన చోట ఆయా గ్రామాల్లో ఆధార్‌కేంద్రాలను ఏర్పాటు చేసి నవీకరణకు చర్యలు తీసుకుంటుననట్లు పేర్కొన్నారు. ఆధార్ నవీకరణ, సవరణల విషయంలో యుఐడీఏఐ ఆదేశాలను ఆధార్‌కేంద్రాల వారు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. నిబంధనల ప్రకారం సరైన పత్రాలు తీసుకుని నవీకరణ పూర్తిచేయాలని, మోసాలు, తప్పులను అరికట్టేందుకు ఈ ఆధార్ నవీకరణ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఆధార్ అప్‌డేట్ జిల్లాలో ఆయా శాఖ ల అధికారులకు సమాచారం అందించామని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలు, పౌరసేవలను పొందేందుకు ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఈసేవా బృందం, శివ, పరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

**కొడకండ్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు అందెసోమనర్సయ్య తల్లి మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి క్వింటాల్ బియ్యంను సర్పంచ్ పసునూరి మధుసూదన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో అందె యాకయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ రమేష్, అందె వెంకన్న, శ్రీశైలం, శ్రావణ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన

**జనగామ రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**

జాతీయ పోషణ మాసంలో భాగంగా జనగామ మండలం చౌడారంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో మహిళా కమిషన్ సభ్యురాలు గద్దల పద్మ, ఏసీడీపీవో విక్టోరియా, సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటీవ్ రేణుక, గ్రామ సర్పంచ్ ముక్కా రాజయ్య సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గద్దల పద్మ ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలను వినియోగించుకుని చక్కటి పోషకాహారం తీసుకుని బాగా చదువుకోవాలని తెలిపారు. విక్టోరియా మాట్లాడుతూ చిరుధానానయలతో చేసిన ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఈ రేణుక విద్యార్థులకు హెల్ప్‌లైన్ సెంటర్లు, చక్కటలి సలహాలు తెలిపారు. గ్రామ సర్పంచ్ ముక్కారాజయ్య విద్యార్థులను సదుపాయాలు వినియోగించుకోవాలని తెలిపారు.



కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డి.రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## భవన నిర్మాణ కార్మికసంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**

మండంలోని చాగల్లు గ్రామంలో భవన నిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. శనివారం జరిగిన కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా పొన్నసాయిలు, ఉపాధ్యక్షులుగా అన్నెపు సమ్మయ్య, కార్యదర్శిగా చేపూరి సురేష్, సహాయ కార్యదర్శిగా మడికంటి వెంకటేశ్, కోశాధికారిగా బాస్కుల దయాకర్, కార్యవర్గ సభ్యులుగా అన్నెపు ప్రవీణ్, బూరలన సాయి, యాట పెద్దయాదగిరి, చేపూరి అవోక్, శెట్టినాగరాజు, వేళ్ల శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తమకు ప్రమాద బీమా కల్పించాలని కోరారు.

# బేబక్క మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

**నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



బేబక్క మరణం విప్లవోద్యమానికి తీరని లోటని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. శనివారం నర్సంపేటలో న్యూడెమాక్రసీ పార్టీ కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుద రైతాంగా పోరాటంలో పాల్గొన్న తన తల్లి అయిన పాలడుగుల మల్లికాంబ స్వీకరించిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించింది. 1979 నవంబర్ 7న తన సోదరుడు పాలడుగుల కృష్ణన్నను రివిజనిస్ట్ గుండాలు హత్య చేయడంతో ఆ రాజకీయాలను వదులుకొని విప్లవ రాజకీయాలని ఎత్తిపత్తి నాటి నుండి తన తుది శ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా ప్రతిఘటన రాజకీయాలను ఎత్తిపడుతూ అడవి ఉద్యమానికి మైదాన ప్రాంత ఉద్యమానికి ఒక వారధిలాగా పని చేసిందని ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకురాలిగా జీవితాన్ని గడిపిందని ఈ క్రమంలో గుండా దాడులను పోలీస్ నిర్బంధాన్ని లెక్క చేయకుండా ఎంతో గుండె దైర్యంతో ప్రజలకు వారి సమస్యల పరిష్కారానికి రాత్రింబవళ్లు పని చేస్తుందని నర్సంపేట ఏజెన్సీ ప్రాంతంలో విప్లవ ప్రతిఘటన ఉద్యమ నిర్మాణానికి ఎంతో కృషి చేసిందని అన్నారు. బేక్క ఎక్కడ అయితే ప్రజలు సమస్యలతోటి ఇబ్బందులు పడుతున్నారో అక్కడ నేనున్నానంటూ సమస్యలను పరిష్కరించిందని ఎంత దూరమైన తన ప్రయాణాన్ని కాలినడకన సాగించిందని ఏజెన్సీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారుల దోపిడికి రెవెన్యూ అధికారుల దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు ప్రజలకు గుండెదైర్యాన్ని నిపిందని అన్నారు. అందుకే బేబక్క భౌతికంగా మన నుండి దైరమైన ఆమె ఆశయాలు లోఆ్యలు వాటి సాధన కోసం నేటి యువతరం పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జక్కుల తిరుపతి, భోగి సారంగపాణి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయయకులు వెంకటస్వామి, పివోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు బుర్రి వీరస్వామి, సాంబన్న, వెంకన్న, గద్దల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దహనంకేసులో ముగ్గురి అరెస్టు

**పాలకుర్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**

మండలంలోని దర్దెపల్లి గ్రామంలో మోటారుబైక్ దహనం చేసిన ఘటనలో ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సీఐ విశ్వేశ్వర్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని దర్దెపల్లి గ్రామంలోని రంజిత్‌కుమార్ అదేగ్రామానికిచెందిన దుంపల నరేష్‌కు మధ్య భూ తగాదాలు ఉన్నాయని ఈ తగాదాల వ్యవహారంలో గ్రామానికిచెందిన తాడెం రవి దుంపల నరేష్ అనే వ్యక్తికి సహకరిస్తున్నాడని అనుమానంతో అతనిపై కక్ష పెంచుకున్నాడు రంజిత్‌కుమార్ అతని తండ్రి నర్సయ్య ప్రోద్బలంతో గ్రామానికిచెందిన బన్నీ సహకారంతో గురువారం రాత్రి రవి మోటారుబైక్ ఇంటినుంచి దొంగిలించి సమీపంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలోకి తీసుకవెళ్లి దహనం చేశారని తెలిపారు. ఈఘటనపై బాధితుడు తాడెం రవి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించనట్లు సీఐ తెలిపారు.

# గ్రీన్‌లాండ్ నూతన బోరు శంకుస్థాపన



**నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

పట్టణంలోని 11వ వార్డులో సంజీవని ఆశ్రమం పక్కన గల గ్రీన్ లాండ్‌లో నూతన బోరును మున్సిపాలిటి చైర్మన్ గుంటి రజిని కిషణ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంప సునీత, రఘునాథ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, గుండెబోయిన కొమురయ్య, సంగెపు శ్రీధర్, గుండెబోయిన కోటి, గంప రామకృష్ణ, అంచూరు రాజేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



పట్టణంలోని పదవ వార్డు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. పదవ వార్డులో హిందుస్మశాన వాటిక సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పట్టణ ప్రగతి నిధుల నుండి 20లక్షల విలువ గల గ్రావెల్ ఫిల్లింగ్‌తో పాటు అస్తికలు భద్రపరుచుకొను గదికి 6లక్షల విలువ గల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పదవ వార్డు డెవలప్మెంట్ కమిటి తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌ల పంపిణి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్‌ల్లో చదువుతున్న పది విద్యార్థులకు శనివారం పరీక్షా ప్యాడ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థులు చదువులను నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. విద్యార్థులు ప్రశ్నాపత్రంలో పూర్తిగా చదివి అవగాహనతో రాయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మోడి రమేష్‌గౌడ్, విష్ణు, గణేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# జయముఖిలో యూబ్లోడ్ యాప్ అవగాహన సదస్సు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

మండలంలోని ఎస్ఎస్ఎస్‌ఆధ్వర్యంలో యూబ్లోడ్ యాప్ అవగాహన సదస్సుని కళాశాల యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.వి.జానకీ, యూబ్లోడ్ యాప్ కమ్యూనికేషన్ మేనేజర్ చిలువేరు శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు యాప్‌ని డౌన్లోడ్ చేసుకున్నారని కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీ.జానకీ, వైస్ ప్రిన్సిపాల్ డా.పీ. శ్రీనివసరావు, అకాడమీ డీన్ ఎండి. హమీద్‌పాషా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సతీష్, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బీజేపీనాయకుల ఆర్థికసాయం



**జఫర్‌గడ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**

మండలంలోని కూనూరు గ్రామంలో కొద్దిరోజుల క్రితం మరణించిన మహ్మద్ ఖదీర్‌పాషా కుటుంబం ఆర్థికపరిస్థితి తెలుసుకుని బీజేపీ నాయకులు రడపాక పవన్‌కుమార్ ఆర్థికసాయం అందచేశారు. శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యం అందచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తౌటిసురేష్, బీజేపీ నాయకులు కోరుకొప్పుల నాగేష్, మూల మహేష్, మైనార్టీ మండల అధ్యక్షులు మహ్మద్ అఫ్జల్, పల్లె సంతోష్‌రెడ్డి,ఓరుగంటి నరేష్, భరత్, రాకేష్ పాల్గొన్నారు.

# నవాబుపేట సర్పంచ్‌ని అభినందించిన కలెక్టర్

చిట్యాల, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

మండలంలోని నవాబుపేట గ్రామ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్‌రెడ్డిలను జిల్లా కలెక్టర్ భవిష్‌మిశ్రా అభినందించారు. జాతీయ పంచాయితీ అవార్డుల ఎంపికలో భాగంగా నవాబుపేట గ్రామం కార్బన్ న్యూట్రిన్ విషెస్ పంచాయితీ రాష్ట్ర స్థాయి పురస్కార్ అవార్డుకు ఎంపికైన విషయం తెలిసిందే, రాష్ట్ర స్థాయి అవార్డును స్వీకరించిన సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్‌రెడ్డి కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. రాష్ట్రస్థాయి అవార్డు పొందిన సర్పంచిని కలెక్టర్ భవిష్ మిశ్రా అభినందించారు.





గ్రామంలోని అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయిస్తానని కలెక్టర్ హామి ఇచ్చినట్టు తెలిపారు. అనంతరం చిట్యాల, టేకుమట్ల జెడ్పిటిసి గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధారత్నాకర్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కలిశారు. తన నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక కావడంపట్ల అభినందనలు తెలుపుతూ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధారత్నాకర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అవార్డు గ్రామస్తులు సహకారంతో అందుకోవడం జరిగిందని తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లా మండల అధికారులకు ప్రజా ప్రతినిధులకు మండల గ్రామ ప్రజలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

# మావోయిస్టు సానుభూతిపరులకు సహకరించ వద్దు

**-కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు**

**-అటవీ గ్రామాల్లో పోలీసుల ముమ్మర తనిఖీలు**

మహాముత్తారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మావోయిస్టు సానుభూతి పరులకు ఎవ్వరూ సహకరించ వద్దని కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు అన్నారు. శనివారం మహాముత్తారం మండలంలోని అటవీ గ్రామాలైన రెడ్డిపల్లి, నిమ్మగూడెం,కనుకునూరు, సింగంపల్లి, యత్నారం, మీనాజీపేట తదితర గ్రామాల్లో సిఐ రంజిత్ రావు, మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ పోలీస్ సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా అవటీ గ్రామాల ప్రజలు, యువతతో కలిసి



ముచ్చటించారు. వారితో కలిసి కాసేపు విశ్రాంతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యువతతో వాలీబాల్ తదితర క్రీడలను వారు ఆడారు. అనంతరం వారు మాట్లాడుతూ..యువత పెడదారిన పట్టకుండా ఉండాలని, మావోయిస్టు భావజ్వాలాలకు ఆకర్షితులై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అడవుల్లోకి వెళ్లి సాధించేది ఏమి లేదని, ఇప్పటికే అజ్ఞాతంలో ఉన్నవారు ఆకలితో అలమటిస్తున్నారని, వారి కుటుంబాలు కూడా చిన్నభిన్నంగా ఉన్నాయని దీంతో వారు సాధించింది ఏమి లేదన్నారు. కావున అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలువాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా సన్మార్గంలో నడిచి కన్నవారి కలలను, గ్రామాల పేరును మంచి గుర్తింపుకు తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ రంజిత్ రావుతో పాటు, ఎస్ఐ దాసరి సుధాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డగోలుగా కోళ్లఫారాల షెడ్ నిర్మాణాలు

**-దుర్వాసనతో అల్లాడుతున్న తండావాసులు**

**-అరికట్టాల్సిన అధికారులు లేకపాయే**

డోర్నకల్, ఏప్రిల్01, ప్రభాతవార్త



కొంతమంది అనుమతులు ఉన్నా లేకున్నా గ్రామశివారు ప్రాంతాలల్లో కోళ్లఫారాల షెడ్‌లు నిర్మించడం వలన కోళ్లద్వారా వచ్చే దుర్గంధపు వాసనతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి సంఘటనే మండలంలోని మల్యాలకుంటతండ గ్రామపంచాయతీ పరిధిలో కోళ్లఫారాల షెడ్‌లు నిర్మించడం వలన కోళ్లద్వారా వచ్చే వాసనతో ఇబ్బందులు పడడమే కాకుండా రోగాలభారిన పడుతున్నామని తండావాసులు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా కోళ్ల షెడ్‌ల వద్ద వీదికుక్కల స్వైర విహారం చెప్పనక్కర్లేదు. గతంలో తండాకు చెందిన కొంతమంది జిల్లా కలెక్టర్‌కు, మంత్రికి ఇతర ప్రజాప్రతినిధులకు పిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని, కోళ్లఫారాల యజమానులు పిర్యాదుచేసిన వ్యక్తి కుటుంబ సభ్యులను తీవ్రంగా గాయపర్చిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవచూపి తండాసమీపంలో ఉన్న కోళ్లఫారాల షెడ్‌లను తొలగించి దుర్వాసన నుండి కాపాడాలని కోరుతున్నారు.

## 25కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు

మరిపెడ, ఏప్రిల్01, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో బిటి రోడ్లకు సుమారు 25కోట్లు మంజూరైనట్లు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు తెలిపారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధిగృహంలో ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితో నిధులు మంజూరైనట్లు తెలిపారు. తండాలను గ్రామ పచాయతీలుగా చేసి వాటి అభివృద్ధికి కోట్ల నిధులను కేటాయిస్తున్న సిఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. మంజూరైన నిధులతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, నాయకులు గుగులోతు రాంబాబు, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, ముఖేష్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గంధసిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## సీఐకు ఘన సన్మానం

భూపాలపల్లి, ఎప్రిల్01, ప్రభాతవార్త



భూపాలపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధుల్లో చేరిన రాంనర్సింహారెడ్డిని శనివారం మహాజన సోషలిస్టు పార్టీ ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. సీఐని కలసి అభినందనలు తెలిపిన వారిలో జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి, కన్వీనర్ గట్ల రాజయ్య, నాయకులు అంతడుపుల సురేష్, ఇంజపల్లి ప్రవీణ్, వైనాల శోభన్‌బాబు, బీముని సారయ్య, బోడ రాజు పాల్గోన్నారు.

## ఎస్పీని కలసిన సీఐ రాంనర్సింహారెడ్డి

భూపాలపల్లి, ఎప్రిల్01, ప్రభాతవార్త



భూపాలపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధుల్లో చేరిన రాంనర్సింహారెడ్డి శనివారం జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే భాదితులకు చట్టపరంగా మెరుగైన సేవలను అందించాలని, ప్రజలతో మంచి సంబందాలను కొనసాగిస్తూ శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచే విధంగా పని చేయాలని కోరారు.

## అధికోత్పత్తి సాధించిన కార్మికులకు అభినందన

కోల్‌బెల్ట్, ఎప్రిల్01, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 కార్మికులు ఆధికోత్పత్తి సాధించి రికార్డు నెలకొల్పారు. గత నెల 31న భూపాలపల్లి ఏరియాలో 23,884 టన్నులను ఉత్పత్తి చేశారు. అందులో కేటికే ఓసీపీ 02 కార్మికులు 16,201 టన్నుల బొగ్గును రవాణా చేసి రికార్డు సాధించారు. అందులో భాగంగా రిలే బి కార్మికులు ఒక్క షిఫ్టులో అత్యధికంగా 5893 టన్నులను బొగ్గు రవాణా చేశారు. బొగ్గు రవాణాకు షిఫ్ట్ అండర్ మేనేజర్ సమ్మిరెడ్డి, శ్రీనివాసరావు, మోహన్, కాలేషా,నజీర్, శంకర్, శంకర్‌రావు, రాజశేఖర్, ప్రశాంత్, సూపర్‌వైజర్‌లు, కార్మికులు, ఎస్‌విఈసి ఇంచార్జి శేషగిరి ఎంతో కృషి చేయగా ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్ యాదయ్య, గని మేనేజర్ బిక్షమయ్య అభినందనలు తెలిపారు.



# మబ్బులతో దిగులు చెందుతున్న రైతన్నలు

-ఎండలతో అల్లాడుతున్న ప్రజలు -ప్రయాణసమయంలో చల్లటి పానియాలు తప్పనిసరి -పనులకు వెళితే పదిలోపే తిరిగి రావాలి





మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

గత కొద్దిరోజులుగా ఉదయంపూట మబ్బులతో మేఘాలు కమ్ముకరావడం.. వర్షాలు వస్తాయనే దిగులతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. గత నెల వచ్చిన గాలివానకు మొక్కజోన్న పంటతోపాటు ఇతర వాణిజ్య పంటలు పూర్తిగా నెలమట్టమయ్యాయి. అంతేకాకుండా రహదారులపై చెట్లు విరిగిపడగా విద్యుత్‌స్థంభాలు నెలకొరగగా అనేక ఆస్థినష్టం కూడా వాటిల్లింది. ఇది ఇలా ఉండగా గత కొద్ది రోజుల నుండి మబ్బులు రావడం చేతికొచ్చిన మొక్కజోన్నతోపాటు వరి ఇతర వాణిజ్య పంటలు మిర్చితోట, మినుము, పెసర ఇతర పంటలు అకాల వర్షాలతో చేతికిరాకుండా పోతాయనే ఆందోళన చెందుతున్నారు. ఇదేసమయంలో ఉదయం 10తర్వాత విపరీతమైన ఎండలు మండుతుండడం దూర ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. ముఖ్యంగా ప్రజలు ఎండల తీవ్రత నుండి కాపాడుకోవడం కోసం చల్లటి పానియాలను ఆశ్రయిస్తున్నారు. గతేడాది మార్చి, ఏప్రిల్ నెలలో తీవ్రమైన ఎండలు దంచికొట్టగా ఇప్పుడు ఉదయం పూట మాత్రం కొంతమేరకు వాతావరణం చల్లబడుతుంది. ఒక ప్రక్క రైతులు మధ్యాహ్న సమయంలో ఎండలను చూసి కొంత ఆనంద పడుతూ ఉదయం సమయంలో మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్, మే నెలలు మాత్రం జాగ్రత్తలు పాటించాలని వైద్యనిపుణులు కోరుతున్నారు. ఎండతీవ్రత వలన దూరప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, తప్పనివరిస్థితిలో వెళ్లాలంటే ఉదయం సవంయంలోనే ప్రయాణాలు చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా ప్రయాణం చేసే సమయంలో చల్లని పానియాలు తీసుకోని వెళ్లాలని సూచిస్తున్నారు. ఇంటి నుండి బయటకు వచ్చే సమయంలో ఎండతీవ్రత నుండి రక్షణ కోసం తప్పనిసరిగా నెత్తిరుమాలుతోపాటు టోపి, గోడుగు, చేనేత వస్త్రాలను ఉపయోగించాలని కోరుతున్నారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లాలనుకుంటే ఉదయం సమయంలోనే వెళ్లి పది గంటల లోపే పనులు ముగించుకొని రావాలని అదేవిధంగా కూలీలు కూడా ఇదే విధానాన్ని పాటించాలని పలువురు తెలుపుతున్నారు.

-------

# దసరా సినిమా నుండి ఆ సీన్ తొలగించాలి



మహబూబాబాద్, ఏప్రిల్01, ప్రభాతవార్త

అంగన్వాడీలను కించపరిచే విధంగా దసరా సినిమాలో సన్నివేశాలు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. శనివారం దసరా సినిమా నడుస్తున్న సూర్య థియోటర్ వద్ద అంగన్వాడీలతో కలసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మార్చి 30న విడుదలైన దసరా సినిమాలో హీరోహిన్ పాత్ర అంగన్వాడీ టీచర్‌గా చూపించారని ఒక సన్నివేశంలో అంగన్వాడీ టీచర్ సాయంత్రం సమయంలో సెంటర్ తాళం తీసి కొంగులో కోడిగ్రుడ్లు దొంగతనంగా తీసుకెళ్తున్నట్లు డైరెక్టర్ చూపించారని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని, అంగన్వాడీ టీచర్‌ల మనోభావాలు దెబ్బతీసేవిధంగా ఉన్నాయని ఆరోపించారు. ఐసిడిఎస్‌లో ఉద్యోగులు గత 45సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అతి తక్కువ వేతనాలతో పేద ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను సుప్రింకోర్టు, కాగ్‌నివేదిక, జాతియ అంతర్జాతీయ సంస్థలు అంగన్వాడీ సేవలను మెచ్చుకున్నట్లు ఆయన గుర్తుచేశారు. అంగన్వాడీ టీచర్ దొంగతనం చేస్తున్న సన్నివేశాన్ని వెంటనే తొలగించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బెస్త సంపూర్ణ, గుగులోత్ సరోజ, యూనియన్ నాయకులు స్నేహబిందు, సుజాత, శివకుమారి, నజ్మా, రజియాబేగం, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధిలో ముందుండాలి:రెడ్యానాయక్



కురవి, ఏప్రిల్01, ప్రభాతవార్త

సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని మండలసమైక్య నూతన కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే పథకాలను మహిళలు వినియోగించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. బ్యాంకుల ద్వారా అందించే రుణాలను తీసుకొని దశలవారిగా చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, తహశీల్దారు ఇమ్మానుయెల్, ఎంపిడివో సరస్వతి, ఎపిఎం కిరణ్‌కుమార్, ఎంపి నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, ముండ్ల రమేష్, రవినాయక్, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మరోసారి ఓటేస్తే పాలేరుగా పనిచేస్తా:ఎమ్మెల్యే రెడ్యానాయక్

ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందించి వారిని మరోసారి తనకు ఓటు వేసేవిదంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని అయ్యగారిపల్లిలో భారత రాష్ట్రసమితి ఆత్మీయసమ్మేళనాన్ని నేటి నుండి నిర్వహించనున్న తరుణంలో ఆయన మాట్లాడుతూ.. మరోసారి ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే మీకు పాలేరుగా పనిచేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, ముండ్ల రమేష్, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, కొండపల్లి శ్రీదేవి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు రాంచంద్రునాయక్ సహకారం



కురవి, ఏప్రిల్01, ప్రభాతవార్త

రేపటి నుండి పదొవతరగతి వార్షిక పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో మండలంలోని కాంపల్లి, సీరోల్ గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదొవతరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో రవాణ సౌకర్యం కోసం మాజీ ఐఎఎస్ అధికారి, ప్రభుత్వ మాజీ ఢిల్లీ అధికార ప్రతినిధి తేజావత్ రాంచంద్రునాయక్ సహకారం అందించారు. అందుకు శనివారం పాఠశాల విద్యార్థులకు నాయకులు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మినారాయణ, సర్పంచ్ శోభారాణిరమేష్, బత్తిని వెంకన్న, కెలోత్ అర్జున్‌చౌహాన్, బొందిలి వెంకన్న, చింతపల్లి ఎల్లయ్య, సిరోల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, ఉపాధ్యాయులు శంకర్, శాంతికుమారి, దత్తప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## పది విద్యార్థులకు వీడ్కోలు



మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్01, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు బాగుంటుందని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ అన్నారు. శనివారం మండలంలోని మాధాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదొవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విజయాలు సాదించాలంటే శ్రమపడాలని సమాజంలో ప్రతిఒక్కరికి కష్టసుఖాలు ఎదురైనప్పుడే ఫలితాలు దక్కుతాయని అన్నారు. విద్యార్థులు చెడుమార్గం వైపు వెళ్లకుండా భవిష్యత్తుపై ఆలోచన చేయాలని, ప్రతి విద్యార్థి పదొవ తరగతిలో మంచిమార్కులు తెచ్చుకొని అటు తల్లిదండ్రులకు, ఇటు ఉపాధ్యాయులకు పెరుతీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, సౌభాగ్య, దుర్గయ్య, నాగరాణి, శేఖర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేపర్‌లీకేజీ నిందితులపై చర్యలు తీసుకోవాలి



మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్01, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రంలో పేపర్ లీకేజికి కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణతో కలసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వైఖరి వల్లనే రాష్ట్రంలో అనిశ్చితి ఏర్పడిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లికేజి అంశంపై కమిటీని రద్దుచేయకుండా నిందితులపై చర్యలు తీసుకోకుండా నోటిఫికేషన్ ఇవ్వడం ఎంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు రాంచందర్‌రావు, పిల్లి సుధాకర్, జావిద్, ఇరుగు మనోజ్, రాజేష్, విజయ్‌కుమార్, శ్రావంతి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలను తగ్గించాలి

మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్01, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం ఏప్రిల్ 1నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తున్న ప్రాణాంతక వ్యాదినిరోదక మందులపై 12శాతం పెంచిన ధరలతోపాటు టోల్‌ట్యాక్సిలు, ఇతర వస్తువులపై విదించిన అదనపు ధరల పెంపును ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి చిన్నచంద్రన్న శనివారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ప్రదానిమోదీ అమిత్‌షాలు అచ్చేదిన్ అంటూ అధికారంలోకి వచ్చి గత 8సంవత్సరాలలో ఇప్పటికి పెంచిన పెట్రోల్, డీజిల్ భారాలతో పాటు నేటినుండి టివిలు, ఫ్రిడ్జిరేట్లు ఇతర గృహఅవసరాల వస్తువులపై పన్నుబారాన్ని వేయడం సిగ్గుచేటని అన్నారు.

## 30లోగా దరకాస్తు చేసుకోవాలి: కలెక్టర్

మహబూబాబాద్, ఏప్రిల్01, ప్రభాతవార్త



ప్రభుత్వ భూములలో ఇండ్లుకట్టుకొని 2020జూన్2వ తేదీ కంటే ముందు నివాసముంటున్న 58,59జీవోల క్రింద ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శనివారం కలెక్టర్ మాట్లాడుతూ.. 58,59 ఉత్తర్వుల క్రింద ప్రభుత్వభూమిలో ఉన్నవారు ఏప్రిల్ 1 నుండి 30తేదీ వరకు గడువు ఉన్నందున మీసేవా కేంద్రాలలో ధరకాస్తు చేసుకోవాలని, అలాగే తిరస్కరించిన ధరఖాస్తుదారులు కూడా మరోకసారి ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపాం

# అంబేడ్కర్ భవనానికి స్థలం కేటాయించాలి

నెల్లికుదురు, ఏప్రిల్ 1,ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ భవనం నిర్మాణం చేసుకోవడానికి మండల కేంద్రంలో ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని మాలమహానాడు పోలిట్ భ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....ప్రజాసంఘాలు సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలంటే పంక్షన్ హాల్‌లలో ఏర్పాటు చేసుకోవాలంటే ఖరీదుతో కూడన పని,ఐనందున ఖరీదు భరించే స్థోమతలో ప్రజాసంఘాలు లేవన్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో అంబేడ్కర్ భవన ఏర్పాటు అవసరం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అంబేడ్కర్‌కు ఎంతో ప్రాదాన్యత ఇస్తున్నారన్నారు. అందులో బాగంగానే నూతనంగా నిర్మాణం చేపడుతున్న అసెంబ్లీకి అంబేడ్కర్ పేరుపెట్టడం, అదే విదంగా త్వరలో అతి ఎంతైన అంబేడ్కర్ విగ్రహాన్ని మరోచోట అవిష్కరించనున్నారు. మండల కేంద్రంలో అంబేడ్కర్ భవనం నిర్మాణం చేపట్టుకోవడానికి ప్రభుత్వ భూముల్లో పట్టాలు పోను మిగులు భూముల్లో సర్వే నెం 362,363,374,317లలో ఎక్కడైనా స్థలం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జిల్లా నాయకులు దాసరి యాకయ్య, పత్తి దర్గయ్య, రామచంద్రు,గార అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తాం

నెల్లికుదురు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



గులాబి జెండా అడ్డా, మానుకోట గడ్డపై వచ్చే శాశసనభ,పార్లమెంట్ ఎన్నికల్లో బారీ మేజారిటతో గెలిపించుకుని గులాబీ జెండాను ఎగురవేస్తామని తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ జిలుకర యాలాద్రీ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణలో మహానీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్, పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలల్లో నియోజకవర్గంలో ఎదో ఒక్క పథకం ప్రతి ఇంటి తలుపును తడ్తున్నాయని,ఈ క్రమంలో భారత ప్రజలకు కేసిఆర్ సేవలు, తెలంగాణ ప్రజలకు కేటిఆర్ సేవలు అవసరం ఉన్నందున కేటిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటం కోసం మానుకోట నియోజకవర్గంకు పార్టీ ప్రతిపాధించిన అభ్యర్ధులను శాశసనభ,పార్లమెంట్ స్థానాలను గెలిపించుకోవడమే లక్ష్యంతో ముందుకు పోతామన్నారు.

## ఆశా కార్యకర్తలు భగవంతునితో సమానం

### బీజేపీ జార్ఖండ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునిత్‌రాయ్

దంతాలపల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త



కరోనా వైరస్ కష్టకాలంలో పనిచేసిన ఆశాకార్యకర్తలు భగవంతునితో సమానమని బీజేపీ జార్ఖండ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునిత్‌రాయ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని అంగన్వాడీకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఎన్ఎం, ఆశాలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వ నిధులను రాష్ట్రప్రభుత్వం సొంత ఖజానాలో వేసుకొని అర్హులకు అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రజలను కోరారు. అదేవిధంగా వైద్యఆరోగ్యకేంద్రంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌ద్వారా అందుబాటులో ఉండాలని కోరారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లేబర్ బోర్డు సభ్యుడు పాదూరి కరుణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, మహిళామోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవికనాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి చీకటి మహేష్, గుగులోతు లక్ష్మణ్‌నాయక్, పూర్ణచందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సందెల్ల శ్రీనివాస్, దాసరి మురళి, సాయికుమార్, చింత శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత,కేసు నమోదు

నెల్లికుదురు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండల కేంద్రం శివారు ఆకేరు వాగులోనుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ....ఆకేరువాగు నుండి ఇసుక రవణా చేస్తున్న ఏడు ట్రాక్టర్లను పట్టుకుని పత్రాలను పరిశీలించిగా ఆరు ట్రాక్టర్లకు ఏలాంటి ఇసుక అనుమతి పత్రాలు లేవని, మరో ట్రాక్టర్‌కు ఇసుక అనుమతి పత్రాన్ని చూపించిన క్రమంలో 6ట్రాక్టర్లపై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

## కేంద్రప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలి

తొర్రూరు రూరల్, ఎప్రిల్01, ప్రభాతవార్త



కేంద్రప్రభుత్వం ఏప్రిల్ 1నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తున్న ప్రాణాంతక వ్యాదినిరోదక మందులపై 12శాతం పెంచిన ధరలతోపాటు టోల్‌ట్యాక్సిలు, ఇతర వస్తువులపై విదించిన అదనపు ధరల పెంపును ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ నాయకులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం డివిజన్ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రదానిమోదీ అమిత్‌షాలు అచ్చేదిన్ అంటూ అధికారంలోకి వచ్చి గత 8సంవత్సరాలలో ఇప్పటికి పెంచిన పెట్రోల్, డీజిల్ భారాలతో పాటు నేటినుండి టివిలు, ఫ్రిడ్జిరేట్లు ఇతర గృహఅవసరాల వస్తువులపై పన్నుబారాన్ని వేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సబ్‌డివిజన్ కార్యదర్శి చింత నవీన్, సింగం యాకన్న, రాములు, అనిల్, దేవెందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలధరలు పెంచడం హర్షణీయం

తొర్రూరు రూరల్, ఎప్రిల్ 01, ప్రభాతవార్త



విజయడైరీలో పాలుపోసే రైతుల ప్రయోజనార్థం ధరలు పెంచడం అభినందనీయం అని పాలకేంద్ర చైర్మన్ రాసాల సమ్మయ్య అన్నారు. శనివారం మండలంలోని వెలికట్టె గ్రామంలోని పాలకేంద్రంలో పాల ఉత్పత్తిదారుల సమావేశాన్ని మేనేజర్ బి.వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ డైరీలకు, దళారులకు పాలుపోసి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వ డైరీకి పాలుపోసి సబ్సిడి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు రమేష్, చంద్రమౌళి, సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సీనియర్ జర్నలిస్టు వాసుదేవ్‌కు పరామర్శా

నెల్లికుదురు (ఇనుగుర్తి), ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పంజాల వాసుదేవ్ ఇటీవల గుండెకు సంబందిచిన ఆఫరేషన్ సిద్దమౌతున్న నేపద్యంలో శనివారం గాయిత్రీ గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్ పరామర్శించి,ఆరోగ్య విషయాలను క్షుణంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బైరు అశోక్‌గౌడ్, బైరు పటేల్ కొంరయ్య, బైరు రవి, వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్, ప్రసాద్, వేణు, రాజు, బైరు వెంకన్న రేషన్ డీలర్, లక్ష్మీన్‌నాయక్, సోమనర్సయ్య, బొలగాని యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

తొర్రూరు రూరల్, ఏప్రిల్01, ప్రభాతవార్త



అంగన్వాడీ సెంటర్‌ల ద్వారా ప్రతిరోజు అందించే పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లైతే గర్భిణీ, బాలితం, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లాప్రజాపరిషత్ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని వెలికట్టె గ్రామంలో స్త్రీ,శిశుమాసోత్సవాల్లో భాగంగా జిల్లా మహిళ శిశుసంక్షేమశాఖ అధికారి వరలక్ష్మితో కలసి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండాలంటే పోషక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాలల్లో పేదరికం, నిరక్ష్యరాస్యత అవగాహన లోపంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు సరైన ఆహారం తీసుకోకపోవడం వల్లనే అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో అంగన్వాడీలకు అధిక వేతనాలు రాష్ట్రప్రభుత్వం సిఎం కేసీఆర్ సారథ్యంలో అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో హైమావతి, సర్పంచ్ పోసాని పుష్పలీలసంతోష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఎసిడిపివో ఇందిరా, సూపర్‌వైజర్లు కవిత, మల్లేశ్వరి, గౌసియా, సునిత, ఉషారాణి, శోభ, సకి, కౌన్సిలర్ సరస్వతి, అంనగ్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మనోధైర్యంతో పరీక్షలకు సిద్ధం కావాలి

### - కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:

పదో తరగతి విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి మనోధైర్యంతో పరీక్షలకు సిద్ధం కావాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు అన్నారు. కమ్యూనిటి పోలిసింగ్‌లో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం ఎస్ఐ జగదీష్ ఆద్వర్యంలో రూరల్ సీఐ నాగరాజు విలేజ్ నెం. 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సమాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుండి జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాటి భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

# ఎస్ఎస్‌సి పరీక్షలకు 506 మంది విద్యార్థులు

## పరీక్షా కేంద్రాలు సిద్ధం చేసిన అధికారులు



గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఈనెల 3 నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు మండలం నుండి 506 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. మండలంలో వివిధ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న 14 ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల నుండి మండలంలో వారికి కేటాయించిన మూడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. గతంలో మాదిరిగానే గూడూరులోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు నిర్వహించనున్నారు. దీనిని సంబంధించి సూపరింటెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ల నియామకాల ప్రక్రియను పూర్తి చేసారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కేటాయించిన గదుల్లో సిటింగ్ అరెంజ్‌మెంట్స్ చేసి హాల్ టికెట్ నంబర్లను విద్యార్థులు గుర్తించే విధంగా బ్లాక్‌బోర్డులపై ప్రదర్శించారు. ఈమేరకు శనివారం పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన ఆయా పాఠశాలలను ఇంచార్జి ఎమ్మీఓ శ్రీదేవి సందర్శించి సిట్టింగ్ ఏర్పాట్లు, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మీఓ మాట్లాడుతూ మండలం లోని 14 పాఠశాలల నుండి 252 మంది బాలికలు, 254 మంది బాలురు ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. మంచి ఉత్తీర్ణతశాతాన్ని సాధించే విధంగా ప్రయత్నించాలన్నారు. ఈనెల 3 నుండి 13 వరకు జరిగే ఎస్ఎస్‌సి పరీక్షల్లో గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ఆరు పేపర్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఉదయం 9.30 నిమిషాలకు పరీక్షలు ప్రారంభమవుతాయని విద్యార్థులు ఆ సమయానికి అర్ధగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అదే విధంగా ఆయా పరీక్షా కేంద్రాల సూపరిండెంట్లుగా వ్యవహరించే హెచ్ఎంలకు పలు సూచనలు జారీ చేసారు.

## ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి



గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఆటోలు నడుపుతున్న వారు అవసరమైన నిబంధనలు పాటించాలని, అతిక్రమించిన వారిపై చట్ట పరమైన చర్యలు చేపడతామని గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటోయూనియన్ సభ్యులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ పలు సూచనలు చేసారు. ఆటోలు నడపడానికి కావాల్సిన అన్ని ధృవపత్రాలు, డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని, ప్రతి ఆటో డ్రైవర్ దగ్గర డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిటెన్స్ సర్టిఫికెట్లు ఖచ్చితంగా ఉండాలని అన్నారు. ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల డ్రైవర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఆటోల్లో ఎవరైనా ప్రయాణీకులు వారి విలువైన వస్తువులను మరిచిపోయి వెళ్లినా, పోగొట్టుకున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఆటోలో సిట్టింగ్ పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించవద్దని, వీటిని అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## కస్తూర్బాలో పోషణ్ అవగాహన



గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

గూడూరు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకులంలో శనివారం పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో సిడిపిఓ నిలోఫర్ అజ్మీ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో, యుక్తవయసు వారిలో, పెద్దల్లో సంభవించే రక్తహీనత, పోషకాహారలోపాల గురించి, పాటించాల్సిన పారిశుద్య జాగ్రత్తల గురించి వివరించారు. అదేవిధంగా సిరి ధాన్యాల ప్రాధాన్యత గురించి కూడా పిల్లలకు తెలియజేసారు. అనంతరం గురుకులం సిబ్బంది, విద్యార్థినులతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ వసంత, ఉపాధ్యాయబృందంతో పాటు ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన టీచర్‌కు సన్మానం



కేసముద్రం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఇటీవల కెయుసి నుండి తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ పొందిన మండలంలోని తాళ్లపూసపల్లి హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు మద్దెల రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈమేరకు శనివారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వైస్‌ఎంపిపి రావుల నవీన్‌రెడ్డి మాట్లాడుతూ రమేష్‌కు డాక్టరేట్ రావడం తాళ్లపూసపల్లికి గర్వకారణమన్నారు. తెలుగు సాహిత్యంలో పట్టున్న ఉపాధ్యాయుడు రమేష్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.యాదగిరి, ఎస్ఎంసి చైర్మన్ దుస్స సుధాకర్, సభ్యులు నరేటి కొమురయ్య, గొర్రె వెంకన్న, పిఆర్‌టియు మండల భాధ్యుడు జనార్ధన్‌రెడ్డి, పిఎస్‌హెచ్ఎం విజయకుమార్, కోట్య, గోపికృష్ణ, సోమయ్య, కుమార్, మల్లారెడ్డి, ఫాహిమ్, నజీర్ పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక సీమంతాలు



కేసముద్రం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని రంగాపురం-2 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణీలకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పోషకాహారం, చిరు ధాన్యాల ప్రాధాన్యత గురించి లబ్దిదారులకు వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దుర్గ, ఎంపిటిసి సభ్యురాలు పార్వతి, సర్పంచ్ రాములు, అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, ధనలక్ష్మి, ఆయాలు పాల్గొన్నారు.

## అధికారపార్టీ నేతలపై విచారణ జరపాలి

కేసముద్రం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌ల కింద ప్రభుత్వ సాయం మంజూరులో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న స్థానిక అధికారపార్టీ నాయకులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాల ద్వారా వారి కుటుంబాల్లో వెలుగు నింపాలన్న సంకల్పానికి కొందరు ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కేసముద్రం మండల కేంద్రానికి చెందిన కొందరు అధికారపార్టీ నాయకులకు, పలువురు సర్పంచ్‌లకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్‌లలో అవినీతికి పాల్పడ్డారంటూ ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పత్రికలలో వచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో విచారణ జరిపించకపోవడం భాధాకరమన్నారు. గతంలో జిల్లాలో ఈ పథకాలపై సామాజిక తనిఖీలు నిర్వహించినప్పటికీ అధికారులు అట్టి నివేదికలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారహక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి క్షేత్రస్థాయిలో విచారణకు ఆదేశించాలని ఆయన కోరారు.

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నేతల పరామర్శ



గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రతినిధులు శనివారం పరామర్శించారు. గూడూరులో విశ్రాంత ఉపాధ్యాయుడు కాల్సాని వెంకటేశ్వర్లు వారం రోజుల క్రితం మృతి చెందగా శనివారం ఆయన ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు ముత్యం రవి తండ్రి కూడా ఇటీవల మృతి చెందగా అక్కడికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, గిరిజన ఉపాధ్యక్షుడు బెల్లయ్యనాయక్, మహిళాకాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుట్టయ్య, మాజీ జెడ్పీటీసి వెంకటేశ్వర్లు, అమరేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ వేం శ్రీనివాసరెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

కొడకండ్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

మండలంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ అధ్యక్షతన శనివారం ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మ హెల్పింగ్‌హ్యాండ్స్ గంట రవీందర్ ఆచరణతో పదవ తరగతి చదువుతున్న 80మంది విద్యార్థులకు మూడవ తేదీనుంచి జరగబోయే పరీక్షల కొరకు కావాల్సిన పరీక్షా సామాగ్రిని, పాడ్స్, స్కేల్స్, పెన్సిల్స్, పెన్నులు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఈ మండలంలో ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఒక టీమ్‌గా ఏర్పడి అనేక కార్యక్రమాలు చేస్తూ ఈరోజు మన స్కూల్‌లో విలువైన పరీక్షా సామాగ్రిని అందచేసిన సంస్థ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్నకుమార్, ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో జామీర్ నాగాలాండ్, తిరుపతిరెడ్డి, సంస్థ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 'ఆరోగ్య మహిళ' ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, ఏప్రిల్01, ప్రభాతవార్త**

ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పనితీరుపై సంబందిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద నిర్వహించే 8రకాల పరీక్షలను ముందుగా ప్రభుత్వ ఉద్యోగులందరికి నిర్వహించాలన్నారు. జిల్లాలో ఐదు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలైన గంగారం, అయోద్యపురంలోని ఆరోగ్య కేంద్రంలలో నిర్వహించిన టెస్టుల నమూనాలతో పాటు పేషంట్‌లను కూడా ఆర్‌బిఎస్‌కే వాహనాల ద్వారా ఇతర పరీక్షల కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలన్నారు. తొర్రూరు, దంతాలపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సేకరించిన నమూనాలతో పాటు పేషంట్‌లను కూడా 102 వాహనాల ద్వారా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తదుపరి టెస్టుల కొరకు తరలించాలన్నారు. కురవి ఆరోగ్యకేంద్రం జిల్లా కేంద్రానికి దగ్గర్లో ఉన్నందున సేకరించిన నమూనాలతోపాటు పేషంట్లను తరలించాలన్నారు. తెలంగాణ డయగ్నస్టిక్ హబ్ ద్వారా నమూనాల ఫలితాలను బట్టి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ టెస్టులకు ప్రతి గురువారం, శుక్రవారాలను కేటాయించాలన్నారు. ప్రతి ప్రాథమిక వైద్యానికి కేంద్రం నుండి తప్పనిసరిగా వారంలో 8మందికి పరీక్షలు నిర్వహించాలని మొత్తంగా ఐదు కేంద్రాల నుండి 40మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేలా నోడల్ అధికారులను నియమించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజు, జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు శ్రీనివాస్, ఉపవైద్యాధికారులు అంబరీష, ఉమాగౌరీ, డాక్టర్ వైదేహి, కంప్యూటర్ ఆపరేటర్‌లు సావిత్రి, సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంత పాలన కొనసాగిన్నాయి

### ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు

### దేశంలో రాష్ట్రంలో సామాన్యులకు దక్కని న్యాయం

### బిఆర్ఎస్ బిజెపి తిరిగి అశికారంలోకి వస్తే బతకలేం

### కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు



**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 01:** రాష్ట్రంలో బిఆర్ఎస్ దేశంలో బిజెపి పార్టీలు నియంత పాలన కొనసాగిస్తున్నాయని సామాన్యులకు న్యాయం అందే పరిస్థితులు లేవని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 34వ డివిజన్‌లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ కరాటే ప్రభాకర్, చిట్టిమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివనగర్, రైల్వేస్టేషన్, పుప్పాల గుట్ట, తదితర కాలనీల్లో హాత్‌సే హాత్ జోడో కొనసాంగింది. డివిన్ ప్రజలను కలుస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలనుసుకుంటూ డివిజల్లో పాద యాత్రను నడిపించారు. టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్తానిక డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో స్థానిక నాయకులతో కార్యకర్తలతో అభిమానులతో కలిసి పర్యటించి డివిజన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుంటూ పాదయాత్రను కొనసాగించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ దేశంలో బిజెపి పార్టీలు తిరిగి అధికారంలోకి వస్తే సామాన్యులకు న్యాయం అందని ద్రాక్షగానే మిగిలి పోతుందని అన్నారు. మతం మత్తులో బిజెపి ఏక పక్ష రాజకీయ నిర్ణయాలతో అధికార దుర్వినియోగం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో దోచుకోవడం దాచుకోవడం తప్పా ప్రజలకు చేసింది ఏం లేదని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని దీవించి అంకాశం ఇవ్వాలని అన్నారు. 34వ డివిజన్లో మోరీలతో పాటు శానిటేషన్ అవస్థలు పడుతున్న కాలనీలే ఎక్కువ అని అన్నారు. తూర్పు నడిబొడ్డున ఉన్న 34వ డివిజన్‌లో రాత్రవేల రాకపోకల్లో అంధాకారమే అలుముకుంటుందని వీధి లైట్లు సరిగా లేక డ్రెనేజి వ్యవస్త సరిగా లేక డివిజన్ వాసులకు ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. తూర్పు ఉమ్మెల్యే అహంకారపు ధోరణికి ప్రజలే బుద్ధి చెబుతారని సామాన్యులకు వ్యాపార వాణిజ్య వర్గాలకు కాంగ్రెస్ హయాంలోనే సమన్యాయం దక్కుతుందని అన్నారు. నగరంలో ఏ ఒక్క డివిజన్‌లో సమస్యలు లేకుండా కనబడడం లేదని వచ్చే ఎన్నికల్లో కొండా దంపతులను గెలిపిస్తేనే తూర్పులో మలి దశ అభివృద్ధి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేశ్, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, కూచన రవిందర్, కత్తెరశాల శ్రీధర్, సంగీత్,ఉమ, అజీర, రమ, దేవి, శ్రీలత, అరుణ, సంతోష్, చందు, కొండా అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## స్త్రీల ఆరోగ్యంపై శ్రద్ధ కనబరుస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ

### ఆరోగ్య మహిళ ఇంటింటి సౌభాగ్యం

### ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### డి.ఎం.అండ్.హెచ్.ఓ డా. అల్లెం అప్పయ్య



**ములుగు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ ఇంటింటికి సౌభాగ్యం అని డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్చి 8, 2023 న ప్రారంభించిన ఈ కార్యక్రమం రాష్ట్రంలో 100 ఆరోగ్య కేంద్రాలలో ప్రారంభించారని తెలిపారు. ములుగులో రెండు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు నాలుగు వారాలలో ప్రతి మంగళవారం ఎదిరా, రొయ్యూరు ప్రాథమిక కేంద్రాల పరిధి లోని వెంకటాపురం ముగ్గురు మరియు ఏటూరునాగారం హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో పరీక్షలు నిర్వహించారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 344 మంది స్త్రీలను పరీక్షించారని, అందులో నుండి ఇప్పటివరకు 29 మందిని డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ములుగుకు స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షించి తగు సలహాలు సూచనలు ఇచ్చి వైద్యం చేయించడం కోసం పంపించడం జరిగిందని అన్నారు. అలాగే శనివారం రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఎనిమిది స్త్రీలను పంపించగా డా. అప్పయ్య ఆసుపత్రికి వెళ్లి ప్రత్యేక శ్రద్ధతో రెఫర్ చేయబడిన స్త్రీలకు ఆరోగ్య మహిళ క్లినిక్ గురించి అవగాహన కల్పించి, స్త్రీ వైద్య నిపుణురాలితో పరీక్షలు చేయించాల్సిందిగా ఆదేశించారు. ఈ భాధ్యతను ఆరోగ్యమైనా క్లినిక్ లో నియమించిన డీఈఓ జ్యోతి మరియు ఎం.హెచ్.ఎన్ మానిటరింగ్ సూపర్‌వైజర్ భాస్కర్‌కు అప్పగించారు.

## చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

**ములుగు జిల్లా ప్రభాతవార్త:** ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య తన ఛాంబర్‌లో శనివారం నీటిపారుదల శాఖ ఇంజనీర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న చెరువులు, కాలువలు మరమ్మత్తులకు మంజూరైన సోమయ్య చెరువు, వడ్డెగూడెం, సింగరకుంటపల్లె, జిన్నెల చెరువు మరమ్మత్తు పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న చెరువులు, కాలువల మరమ్మతుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో చివరి పంటపొలం వరకు కాలువల ద్వారా నీరు అందించాలని, సాగు నీరు విషయంలో రైతులు ఇబ్బందులు పడొద్దని ఆయన అన్నారు. తాడ్వాయి మండలంలో ఐదు, గోవిందరావుపేట మండలంలో రెండు, వెంకటాపురం మండలంలో రెండు, ములుగు మండలంలో ఒకటి ఇంకా మిగిలి ఉన్న చెరువులు, కాలువల మరమ్మతుల పనుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి 5వ తేదీలోగా సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అధికారి బాబురావు, ఈఈ వెంకట కృష్ణారావు, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని పరీక్షలకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 42పరీక్షా కేంద్రాలు అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులకోసం ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో జనగామ నియోజకవర్గపరిధిలో 16కేంద్రాలు, పాలకుర్తి పరిధిలో 9కేంద్రాలు, ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో 17కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ కేంద్రాలలో మొత్తం 6748మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఇందులో 3263మంది బాలురు, 3485మంది బాలికలు ఉన్నారు.

**పరీక్ష తేదీలు.. సమయం..:**

ఈనెల 3వ తేదీనుంచి 13వ తేదీ వరకు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్ష ఉంటుందని, ఐతే కంపోసిట్ కోర్సులు పరీక్షల సమయం పార్ట్ 1 ఉదయం 9.30గంటలనుంచి 11.30గంటలవరకు ఇందులోచివరి 30నిముషాలు పార్ట్-బి రాయాల్సి ఉంటుందని, అలాగే 11.30గంటల నుంచి 11.50గంటల వరకు పార్ట్1 సమాధాన పత్రాలు విద్యార్థులనుంచి తీసుకుని పార్ట్ 2 ప్రశ్నపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్ట్ 2పేపర్ 11.50గంటల నుంచి 12.50గంల వరకు రాయవలసి ఉంటుందని, అలాగే 10వ తేదీన జరిగే సైన్స్ పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి 11వరకు భౌతికరసాయన శాస్త్రం పరీక్ష ( ఇందులో చివరి 15నిముషాలు పార్ట్‌బి) రాయాలన్నారు. అలాగే 11గంటలనుంచి 11.20గంటల వరకు పార్ట్1 సమాధాన పత్రాలు విద్యార్థుల నుంచి తీసుకుని పార్ట్2 ప్రశ్నపత్రం ఇవ్వడం జరుగుతుందని, అలాగే 11.20నుంచి 12.50వరకు జీవశాస్త్రం పరీక్ష పత్రం ఇందులో చివరి 15నిముషాలు పార్ట్‌బి రాయల్సి ఉంటుందని తెలిపారు.



**పరీక్ష సిబ్బంది నియామకం..:**

42కేంద్రాలలోజరిగే ఈ పరీక్షలకు 42మంది చీఫ్‌సూపరింటెండెంట్, 43మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 42మంది సిట్టింగ్‌స్క్వాడ్, ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 384మంది ఇన్విజిలేటర్లు, 84మంది అటెండర్లు, 84మంది వాటర్‌మెన్‌లు ప్రతీ పరీక్ష కేంద్రంలో వైద్యసిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

**జిరాక్స్ కేంద్రాల మూసివేత..:**

పరీక్ష జరిగే సమయంలో కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షకేంద్రంలో మొబైల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకూడదని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.

**పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు..:**

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, 144సెక్షన్ విధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థిని విద్యార్థులకు ఒకగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా టీఎస్‌ఆర్‌టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్‌టీసీ అధికారులను ఆదేశించామన్నారు.

**సీసీ కెమెరాల ఏర్పాటు..:**

ఈసారి అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీకెమెరాలు ఏర్పాటు చేశామని, సీసీకెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాలను తెరిచేలా ఆదేశించామని, పరీక్ష పూర్తయిన తరువాత పేపర్లను ప్యాకింగ్‌చేసి పోస్టాఫీసులో భద్రపరిచేలా ఏర్పాట్లు చేశామన్నారు.

**పరీక్ష కేంద్రాల వద్ద సౌకర్యాలు..:**

పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు తాగునీరుసౌకర్యం అలాగే వేసవి దృష్ట్యా వైద్యసిబ్బంది ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉంచుతామన్నారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు..:**

జిల్లాకేంద్రంలో సందేహాల నివృత్తి కోసం కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా విద్యార్థిని విద్యార్థులు సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 6304062768నంబర్‌కు కాల్‌చేసి నివృత్తి చేసుకోగలరు.

**ప్రథమ స్థానం లక్ష్యంగా..:**

ఈసారి జనగామ జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానం సాధించాలనే లక్ష్యంగా విద్యార్థిని విద్యార్థులకు నవంబరు 14వ తేదీనుంచి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించామని, ఈ ప్రత్యేక తరగతుల సమయంలో వారికి పోషక విలువలు కలిగిన స్నాక్స్ కూడా అందించడం జరిగిందన్నారు. అలాగే రెండుసార్లు ప్రీ ఫైనలన పరీక్షలు నిర్వహించి అందులో వెనుకబడిన విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందన్నారు. ఈసంవత్సరం రాష్ట్రంలో జనగామ జిల్లా ప్రథమస్థానంలో నిలుస్తుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తంచేశారు.

**ప్రశాంతంగా పరీక్షలు రాయాలి..:**

విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్ష రాయాలని, పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని తెలిపారు. పరీక్షల విషయంలో తల్లిదండ్రులు పిల్లలను భయాందోళనకు గురిచేయకుండా వారిని మానసికంగా సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని సూచిస్తున్నామన్నారు. విద్యార్థులు కూడా అనవసర భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు.